రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 134 | శనివారం 21 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 134 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 SATURDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

### విశాఖలో 'యోగాంధ్ర'...

## ఏర్పాట్లు మామూలుగా లేవు మరి

- విశాఖలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- హాజరుకానున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సాగర తీరంలో 5 లక్షల మందితో యోగాసనాలు, ప్రపంచ రికార్డు లక్ష్యం
- ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 34 కిలోమీటర్ల మేర కార్యక్రమం
- రూ.62 కోట్ల వ్యయంతో ఏర్పాట్లు, పటిష్ట భద్రతా చర్యలు
- వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం సిద్ధం



విశాఖపట్నం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "యోగాంధ్ర 2025" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. జూన్ 21వ తేదీన (శనివారం) విశాఖ సాగర తీరంలో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా యోగాసనాలు వేయనున్నారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం**

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి

3వ పేజీలో

### ఆంగ్ల భాషపై అమిత్ షా వ్యాఖ్యలు..

## స్పందించిన రాహుల్ గాంధీ

**ఆంగ్ల భాష నేర్చుకోవడం అవమానకరం కాదన్న రాహుల్ గాంధీ**
**ప్రపంచంతో పోటీ పడాలంటే ఆంగ్లం తప్పనిసరి అని స్పష్టీకరణ**
**విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని వెల్లడి**
**పేద విద్యార్థుల ఉన్నతి బీజేపీ, ఆర్ఎస్ఎస్ లకు ఇష్టం లేదని విమర్శ**
**మాతృభాషలతో పాటు ఆంగ్ల విద్య అవసరమని సూచన**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రపంచ వేదికపై పోటీ పడాలనుకునే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం ఎంతో కీలకమని, ఇది వారి సాధికారతకు చిహ్నమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ విధంగా స్పందించారు.ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుపడాల్సిన విషయం కాదని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన ఉపాధి అవకాశాలను కూడా ఆంగ్ల భాష కల్పిస్తుందని ఆయన తెలిపారు. మాతృభాషకు ఎంత ప్రాధాన్యత ఉందో, ప్రస్తుత ప్రపంచంలో రాణించడానికి ఆంగ్లానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో సమానత్వాన్ని సాధించడం ఆ రెండు సంస్థలకు ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. అందుకే వారు విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.దేశంలోని ప్రతి భాషకు దాని సొంత ఆత్మ, సంస్కృతి, జ్ఞాన సంపద ఉన్నాయని, వాటన్నింటినీ మనం గౌరవించాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో ప్రపంచంతో సమర్థవంతంగా పోటీ పడేందుకు వీలుగా ఆంగ్ల విద్యను కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. మన దేశాన్ని, సంస్కృతిని, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ పరాయి భాషా సరిపోదని, విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు.

## విశాఖకు ప్రధాని మోడీ..

**స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం..**



: భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖకు అడుగుపెట్టారు.. ఒడిశా పర్యటన ముగించుకుని విశాఖ చేరుకున్న ప్రధాని మోడీకి ఐఎన్ఎస్ డేగా వద్ద స్వాగతం పలికారు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్.. ఇక, ఐఎన్ఎస్ డేగా నుంచి రోడ్డు మార్గాన ఐఎన్ఎస్ చోళాకు వెళ్లారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేయనున్నారు మోడీ. కాగా, రేపు విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా.. ఆర్కే బీచ్ లో రేపు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది ఏపీ ప్రభుత్వం.. అక్కడ యోగాసనాల్లో పాల్గొంటారు ప్రధాని మోడీ...రేపు ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొననున్నారు.. ఉదయం 6.25 గంటలకు రోడ్డు మార్గంలో ఆర్కే బీచ్కు చేరుకోనున్న ఆయన.. ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకు యోగా విన్యాసాలు చేయనున్నారు.. ప్రధాని మోడీతో పాటు ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ భారీ యోగా ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు.. ఆ తర్వాత ఉదయం 7.50 గంటలకు ప్రధాని ఆర్కే బీచ్ నుంచి బయలుదేరి ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్కు చేరుకుంటారు.. అక్కడ ఉదయం 8.15 నుంచి 11.15 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.. అనంతరం ఉదయం 11.25 గంటలకు ఐఎన్ఎస్ పరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, 11.50 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ..

### ఏపీలో మహిళలకు ఉచిత ప్రయాణం..

## కొత్త బస్సుల కొనుగోలుకు చర్యలు వేగవంతం



అమరావతి: ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఆ లోపే సరికొత్త బస్సులను రోడ్డెక్కించేందుకు చర్యలు తీసుకుంటోంది.'PM e-బస్ సేవా' పథకం కింద కేంద్రం సమకూర్చే ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 750 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించగా.. బస్సుల కొనుగోలు కోసం తగిన ప్రతిపాదనలను ముందుగా కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించాల్సి ఉంది. ప్రతిపాదనల తయారీ కోసం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధ్యక్షతన స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. కమిటిలో మరో ఆరుగురు సభ్యులను కూడా నియమించింది. కమిటీ సభ్యుడు, కన్వీనర్‌గా ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకాతి రుమలరావు వ్యవహరిస్తారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సహా రవాణా, ఆర్థిక, పరిశ్రమల శాఖల ముఖ్య కార్యదర్శులను కమిటీలో సభ్యులుగా నియమించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 11 నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. వీటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్దేశించింది. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జగన్ నేర స్వభావి: ధూళిపాళ్ల నరేంద్ర

**యువతను రెచ్చగొట్టి నేరాల వైపు ప్రోత్సహించారని ధ్వజం**
**యువతను పక్కదారి పట్టించారని మండిపాటు**
**టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని వ్యాఖ్య**

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ పై పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఒక నేరపూ రిత స్వభావం కలిగిన వ్యక్తి అని ఆయన విమర్శి ంచారు. క్రిమినల్ ముఖ్యమంత్రికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ముఖ్యమంత్రికి మధ్య తేడాను ప్రజలు జగన్, చంద్రబాబుల పాలనను చూసి తెలుసుకోవచ్చని ధూళిపాళ్ల అన్నారు.యువతను తప్పుదోవ పట్టించి, వారిని నేర కార్యకలాపాల వైపు ఉసిగొ ల్పుతున్నారని జగన్‌పై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పోలీసు యం త్రాంగంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. యువతను ఈ విధంగా తప్పుదారి పట్టించడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఈ ఉదయం చింతలపూడి గ్రామంలో ధూళిపాళ్ల రైతులకు వ్యవసాయ డ్రోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించడం

### చంద్రబాబు తలచుకుంటే ..

## జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు: లోకేశ్

**టీడీపీ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదన్న మంత్రి లోకేశ్**
**సాక్ష్యాలుంటే జగన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ**
**మద్యం, వివేకా హత్య కేసుల్లో జగన్ ప్రమాణం చేస్తారా అని సవాల్**
**ప్రధాని మోదీతో భేటీపై తొలిసారి పెదవి విప్పిన మంత్రి నారా లోకేశ్**
**సూపర్ సిక్స్ హామీల అమలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం**



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. మద్యం కుంభకోణంలో జగన్‌కు ఒక్క పైసా కూడా ముట్టలేదని దేవుడిపై ప్రమాణం చేయగలరా అని బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని చెబుతూనే, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**జగన్‌కు లోకేశ్ సూటి సవాల్**

మద్యం కుంభకోణంపై జగన్‌మో హన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మద్యం వ్యాపారం లో ఒక్క పైసా కూడా తినలేదని జగన్ దేవుడి మీద ప్రమా ణం చేయాలి. ఇదే నా సవాల్. గతంలో వివేకా హత్య కేసులో మా కుటుంబానికి ఎలాంటి సంబ ంధం లేదని నేను ప్రమాణం చేస్తానని, మీరు కూడా రావాలని అలిపిరిలో సవాలు విసిరితే జగన్ పారి పోయారు" అని గుర్తుచేశారు. చంద్రబాబు నిజంగా కక్ష సాధించాలనుకుంటే రెండు నిమిషాలు పట్టదని, కానీ తాము విధానాల ప్రకారమే వెళ్తామని, ప్రజలు

### ఎన్నికల వీడియోలు..

## 45 రోజుల తర్వాత తొలగించండి

**రాష్ట్రాలకు ఈసీ సూచన**




దిల్లీ: ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓ కీలక నిర్ణయం తీసుకుంది.ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు,

# మీ సమస్యకు పరిష్కారం చూపిస్తాం

## ఆందోళనలు చేయడం సమస్యకు పరిష్కారం కాదు
## బాపట్ల డిఎస్పి రామాంజనేయులు



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 20 : సముద్ర తీరంకు ఆనుకుని ఉన్న స్ట్రైట్ కట్ కాలువ వద్ద మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువను పూడ్చివేసి తమ పడవలు సముద్రంలోకి వెళ్ళనీయకుండా పనులు చేస్తున్నారని గత రోజులుగా బాపట్ల మండలం విజయలక్ష్మి పురం గ్రామానికి చెందిన మత్స్య కారులు, పరిసర ప్రాంతాల మత్స్య కారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ తమకు సహకరించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆందోళన చేస్తున్నారు. శుక్రవారం కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ తీవ్ర స్థాయిలో ఆందోళన జరగడంతో బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంఘటన ప్రదేశానికి చేరుకొని ఆందోళనకారులకు సర్ది చెప్పారు. ప్రజా సంఘాలు మత్స్యకారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనకారులకు మద్దతు తెలపడంతో ఆందోళన మరింత బలపడింది. తమ సమస్యకు పరిష్కారం దొరికేంతవరకు ఆందోళన చేస్తామని ప్రభుత్వ భూమిని ఆక్రమించి కాలవను పూడ్చివేస్తున్న వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిపై డిఎస్పీకి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**సమస్యకు పరిష్కారం చూపిస్తాం**

మత్స్య కారుల సమస్యకు పరిష్కారం చూపిస్తామని బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు అన్నారు. మత్స్యకారులు స్థల వివాదంపై ఆందోళన చేయడం సమస్యకు పరిష్కారం కాదని అన్ని విధాల విచారణ జరిపి పరిష్కారం చూసేందుకు కృషి చేస్తామని చెప్పారు. తక్షణమే ఆందోళన విరమించి ఎటువంటి గొడవలు చేయకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా ఉండాలని డిఎస్పి మత్స్యకారులను కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి స్ట్రైట్ కట్ కాలమును పూడ్చివేస్తున్నారని వారి పడవలు సముద్రంలోకి వేట చేసుకోవడానికి వెళ్లేందుకు ఆటంకం కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రస్తుతానికి కాలువకు అడ్డంగా ఉన్న రాళ్లను తొలగిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరపనున్నారని స్థల వివాదం విచారణ అనంతరం వివరాలను రెవిన్యూ శాఖ అధికారులు వెల్లడిస్తారన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం లేకుండా సమస్యలు తలెత్తకుండా ఈ వివాదాస్పదంగా ఉన్న భూమిలోకి ఎవరు రాకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ 163 బి.ఎస్.ఎన్ యాక్ట్ ను అమలు చేశారని, ఎవరు కూడా ఈ ప్రదేశంకు రాకూడదన్నారు ప్రస్తుతానికి నిషేధిత ప్రాంతంగా ప్రకటిస్తున్నామని, ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా ఈ ప్రదేశంకు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సిఆర్డిఏ అనుమతి

## ఎన్నికల మరో హామీని నెరవేర్చిన పెమ్మసాని
## పెమ్మసాని చొరవతో రూ. 48 కోట్ల నిధులను మంజూరు చేసిన సిఆర్డిఏ



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 20 :గుంటూరు పెమ్మసాని చొరవ ఫలితంగా గుంటూరు నగరాభివృద్ధికి మరో 48 కోట్లు వచ్చి చేరాయి. ఎన్నికల హామీలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఆయన ఇచ్చిన హామీ నెరవేరబోతోంది. ఆ దిశగా అడుగులు వేసిన గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ కారణంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 రహదారి నిర్మాణానికి గాను రూ 48 కోట్ల నిధులను మంజూరు చేస్తూ సిఆర్డిఏ అనుమతులను శుక్రవారం జారీ చేసింది. వివరాల్లోకి వెళితే పేరేచర్ల నుంచి పలనాడు వైపునకు ప్రయాణించేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 రోడ్డు ప్రధాన రహదారిగా ఉపయోగపడుతుంది. పల్నాడు నుంచి వచ్చే వాహనాలు, భారీ వాహనాలు గుంటూరు బయటనుంచి ప్రయాణించే విధంగా ఈ రహదారి డిజైన్ చేయబడింది. 2014 - 19 సమయంలో టిడిపి ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించగా, పనులన్నీ పూర్తి కాగా సుమారు ఒకటిన్నర కిలోమీటర్ రహదారి నిర్మాణం పెండింగ్ పడింది. 2019 ఎన్నికల తరువాత రహదారి నిర్మాణం పూర్తిగా చతికిల పడింది. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత పెమ్మసాని ఆ ప్రాజెక్టుపై తిరిగి దృష్టి పెట్టారు. కాగా పలుమార్లు ఇన్నర్ రింగ్ రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించిన పిదప స్ట్రక్చరల్ నష్టపరిహారం చెల్లించాల్సిన పనులను, పెండింగ్లో ఉన్న రహదారి నిర్మాణ బాధ్యతను పెమ్మసాని తీసుకున్నారు. నివాసితులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్న ఆయన, నష్టపరిహారం బాధ్యతను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కి అప్పగించారు. అనతి కాలంలోనే అక్కడ నివసించే వారికి రూ. 6.73 కోట్లు నష్టపరిహారాన్ని చెల్లించడంలో పెమ్మసాని కృషి ఎంతైనా ఉంది. అనంతరం జిఎంసి నుంచి సిఆర్డిఏ కు వెళ్లిన ప్రతిపాదనల నిమిత్తం సి ఆర్ డి ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి రూ 48 కోట్లను ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 పెండింగ్ రహదారి నిర్మాణానికి కేటాయిస్తూ అనుమతులను మంజూరు చేసింది. ఈ యావత్ ప్రక్రియకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రమంత్రి పి నారాయణ కి, సిఆర్డిఏ అధికారులకు, జిఎంసి అధికారులకు, నాయకులకు పెమ్మసాని ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

- -రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి
- -ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి
- -రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు,జూన్ 20 రాయల్ జర్నలిజం ప్రతినిది: పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫామ్ కంపెనీ అజంతా సోయ లిమిటెడ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని, వేలాది ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని,ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయిల్ ఫామ్ కు మంచి భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.ఆయిల్ ఫామ్ సంబంధిత ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉందన్నారు. లాభదాయక పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గ చూపుతారన్నారు. దీనికి అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు వంటి అన్ని విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఫ్యాక్టరీ ఏర్పడితే స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూరుతుందన్నారు.వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం కలుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఒక హెక్టార్కు రూ.20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్ రెడ్డి , మేనేజర్ సర్తాజ్ బాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

# భూమి దస్త్రాల తోనే రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 20 :భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించారు. విజ్ఞానం పెంచుకుంటేనే రెవిన్యూశాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించగలమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివన్నారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసేది రెవెన్యూ శాఖ ఒకటేనన్నారు. రెవిన్యూశాఖలో అన్ని హోదాలలో శిక్షణ పొందిన తరువాతనే ఐఏఎస్ లుగా నియమితులవుతారన్నారు. రెవిన్యూ శాఖలోకి వచ్చిన ప్రతి ఉద్యోగి చట్టాలు, జీవోలపై అవగాహన పొందితేనే ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు విశేష సేవలందించే భాగ్యం రెవిన్యూశాఖ ద్వారానే ఏర్పడుతుందన్నారు. నూతనంగా రెవిన్యూలోకి వచ్చే ఉద్యోగులకు చట్టాలపై కనీసం అవగాహన ఉండటం లేదన్నారు. విధుల నిర్వహణలో మరింత ప్రావీణ్యం పొందాలన్నారు. ఈనెలఖరకు ఉద్యోగ విరమణ ముగ్గురు తహసిల్దార్లు సీతారత్నం, త్రిపుర బాల సుందరమ్మ, వెంకటరత్నంలను ప్రత్యేకంగా అభినంది ంచారు.జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలున్న రెవెన్యూశాఖ మాతృశాఖగా ప్రాచుర్యం పొందిందని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్



శాఖలన్నింటికీ మాతృ శాఖగా రెవెన్యూ శాఖ నిలుస్తోందన్నారు. ప్రత్యేక గుర్తింపు ఉన్న రెవెన్యూ శాఖ పుట్టినరోజును ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. 240 సంవత్సరాల క్రితం రెవిన్యూ బోర్డు ఏర్పాటు కాగా, ఆ రోజునే రెవిన్యూ డే గా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆర్ ఎస్ ఆర్ మొదలైన నాటినుండి రెవెన్యూకు ప్రత్యేక హోదా ఉందన్నారు. రెవిన్యూలో భూమి దస్త్రాల విలువ రూ.కోట్లతో సమానమన్నారు. ఇందులో పనిచేస్తే ఎంతో విలువ, హోదా లభిస్తుందన్నారు. విపత్తు సమయాలలో రెవెన్యూ శాఖ

చెప్పారు. విపత్తు, ఎన్నికల నిర్వహణ సమయంలో రెవిన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన నాటి నుంచి రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన అధికారాలతో ముందుకు సాగుతోందన్నారు. రెవిన్యూ అధికారులు భూ పరిపాలన అధికారులుగా వ్యవహరించడం విశేషం అన్నారు. రెవిన్యూ శాఖకు ఉన్న విస్తృతమైన అధికారాలను వివరించారు.ప్రజలకు నిరంతరం సేవలందించే ప్రత్యేక హోదా రెవెన్యూ శాఖకు ఉందని బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా చెప్పారు. ప్రభుత్వంలో రెవెన్యూశాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు న్యాయం చేయడంలోనూ ప్రథమంగా నిలుస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు.రెవెన్యూ ఉద్యోగాలు బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని కె ఆర్ ఆర్ సి ఉపకలెక్టర్ లవన్న చెప్పారు. భూమికి అన్ని రకాల భూములకు యాజమాన్య హక్కులు కలిగి ఉండేది, కల్పిం చేది రెవెన్యూ శాఖ మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమ ంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కనకరా జు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుల సమస్యల పరిష్కారమే ..

# రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ యొక్క ప్రధాన ఉదేశ్యం



రాయల్ జర్నలిజం ప్రతినిధి (బాపట్ల) జూన్ 20 :ఆంధ్ర రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ ముఖ్యాలయం) ఫీల్డ్ మార్షల్ కె ఎం కరియప్ప సూచనలను బట్టి మినిస్ట్రీ అఫ్ డిఫెన్స్ వారి తో అనుసంధానం చేయబడిన ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ వారితో ఆమోదింపబడిన ఏకైక పెద్ద సముదాయం) మన బాపట్ల పట్టణంలోని 32 వ వార్డు నరాల శెట్టి వారి పాలెం నందు గల ఆంధ్ర రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్. ఈ లీగ్ వివిధ జిల్లాల నుండి 11 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో మూడు రీజన్స్ గా ఏర్పడి బాపట్ల జిల్లా ముఖ్యాలయం గా రాష్ట్ర మాజీ సైనికుల లీగ్ అధ్యక్షులు మరియు స్థాపకులు గా రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ నాయకత్వం లో రిజిస్ట్రేషన్ చేయబడి ఢిల్లీ లీగ్ ముఖ్యాలయం వారితో అఫిలియేషన్ చేయబడి గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం లో గల 26 జలాల మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలతో అభినందనలను పొందుకుంటున్నది. సేవలందుకున్న మాజీ సైనికుల ఆనంద బాష్పాలే తమకు సన్మానాలని గర్వంతో కృషి చేస్తూ రాష్ట్రం లో అనేక మంది హృదయాలలో స్థానం సంపాదించుకుంటున్నది ఆంధ్ర రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్. మాజీ సైనికుల సమస్యల పరిష్కారమే రాష్ట్ర లీగ్ యొక్క ప్రధాన ఉదేశ్యమని.రాష్ట్ర మాజీ సైనికుల లీగ్ అధ్యక్షులు, స్థాపకులు గా రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ అన్నారు.శుక్రవారం ఈ సందర్భంగా రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న ఒక మాజీ సైనికుడు రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ రాగా ఆయన స్పర్శ్ ప్రొఫైల్ ను చెక్ చేసిన అనంతరం వాలిడేషన్ డ్యూ ఉండటం, ఆయన వ్రేలిముద్రలు పడక పోవడం వలన ఐరిస్ పరికరం ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అందించి పెన్షన్ ను పునరుద్దీకరించామన్నారు. పెన్షన్ లో బేసిక్ పే తక్కువ రావడం గమనించి తగు ఉత్తరప్రత్యుత్తరాలు జరిమని, ఇప్పటివరకు చేసిన ప్రయత్నం 4 సార్లు విఫలమైందని తెలియచేస్తూ అందించిన సేవలకు ధన్యవాదములు తెలియచేశారు. రాష్ట్రంలో 26 జిల్లాల త్రి దళ మాజీ సైనికుల సేవలే తమ ప్రధాన లక్ష్యం గా ఉన్నతాధికారులతో చర్చలు కొనసాగిస్తూ కృషి చేస్తున్న రాష్ట్ర లీగ్ ను మాజీ సైనికులు హృదయపూర్వక ధన్యవాదములతో అభినందిస్తూ కొనియాడు తున్నారన్నారు. 26 జిల్లాల త్రి దళ మాజీ సైనికులకు తమ కార్యాలయం ద్వారా సేవలందించడమే ప్రధాన కర్తవ్యమని ఈ విషయాన్నీ మాజీ సైనికులు గుర్తించి తమ సమస్యలను రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాజీ సైనికులు సుబేదార్ కె మాణిక్యరావు కి ०91 79895 13093 కాల్ చేసి సంప్రదించగలరని అత్యవసరమైన పరిస్థితుల్లో రాష్ట్ర లీగ్ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ కి ०91 81215 72499 కాల్ చేయగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర లీగ్ ముఖ్య కార్యదర్శి కాగిత మాణిక్యరావు మరియు రాష్ట్ర లీగ్ కోశాధికారి షేక్ కాలేషా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్ల తహసిల్దారుగా సిహెచ్ నరసింహా రావు...



కంచికచర్ల జూన్ 20 : కంచికచర్ల తాసిల్దార్ గా సిహెచ్ నరసింహారావు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కంచికచర్ల డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తున్న వేమూరి మానస, కంచికచర్ల తాహసిల్దారుగా ఇప్పటివరకు అదనపు బాధ్యతలు నిర్వహించారు. నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు గుడివాడ ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేసి సెలవు పై ఉన్నారు. తాజాగా నరసింహారావును కంచికచర్ల తాహసిల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈమేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. నరసింహారావు గతంలో కంచికచర్ల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా, పిడిఎస్ డిటీ గా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు చేపట్టిన తాహసిల్దారును డీటీ మానస, ఆర్ ఐ వెంకట్, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయండి..... ఎంపీడీవో లక్ష్మి

కంచికచర్ల : అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగాకంచికచర్ల మండల ప్రజా పరిషత్ పరిధిలో గల 17 గ్రామ సచివాలయాలలో యోగ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి ఎం లక్ష్మీ కుమారి తెలిపారు. కంచికచర్ల మండల పరిషత్తు పరిధిలోని గుర్తించిన మొత్తం 121 ప్రదేశాలలో యోగ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంచికచర్లకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనూ కంచికచర్ల మార్కెట్ యార్డ్ నందు యోగ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వాహనదారులకు జరిమానా జైలు శిక్ష

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 5 మందికి గిద్దలూరు కోర్టు షాక్ ఇచ్చింది. మద్యం తాగి వాహనం నడిపిన 5 మందిని డ్రంకన్ డ్రైవ్ లో పరీక్షించిన బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో న్యాయమూర్తి కె. భరత్ చంద్ర ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించడంతో పాటు ఒకరికి 5 రోజులు ఇద్దరికీ 3 రోజులు మరో ఇద్దరికి 2 రోజులు శిక్ష విధించారు. ముద్దాయిలు 10వేలు జరిమానా కట్టని యెడల మరో 15 రోజులు పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్రారెడ్డి వాహనదారులను హెచ్చరించారు.




# ప్రజల గుండెల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డిని భూస్థాపితం చేయడం ఎవరి తరం కాదు

## గోరంట్ల వ్యాఖ్యలు సిగ్గుచేటు: జమ్మలమడక నాగమణి




కాకినాడజూన్ 20 : జగన్మోహన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామంటూ చంద్రబాబు ఆయన తల నరికేస్తామంటూ గోరంట్ల చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను దిగజార్చి హత్యా రాజకీయాలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తాము అభిమానించే నాయకుని కలుసుకోవడం కూడా తప్పే అన్నట్లు చిత్రీకరించే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. ప్రతిపక్ష నాయకుని యొక్క చావును కోరుకుంటున్నారు అంటే అధికార పక్షం యొక్క ఆలోచన విధానం ఏమిటో ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు.ఇటువంటి ఆలోచనలు కలిగిన నాయకులు ఎంతమందిని భూస్థాపితం చేసి తమ అధికారాన్ని కాపాడుకుంటారని ఆమె ప్రశ్నించారు. గతంలో కూడా అయ్యన్నపాత్రుడు జగన్ ఓడిపోయాడు తప్ప చచ్చిపోలేదని వ్యాఖ్యానించారని వీరి ఆలోచన విధానం చూస్తుంటే అధికారం దక్కించుకోవడానికి ఎవరినైనా చంపడానికి కూడా వెనుకాడరు అనే విషయం అర్థం అవుతుందని అన్నారు. గతంలో చంద్రబాబు కూడా వెన్నుపోటు రాజకీయాల ద్వారా ఎన్టీఆర్ ను భూస్థాపితం చేయడానికి ప్రయత్నించారని అది తన వల్ల సాధ్యం కాదని గ్రహించి నేడు తన పార్టీని అధికారాన్ని కాపాడుకోవడానికి ఆయన విగ్రహాలకు పూజిస్తున్నట్లు నటిస్తున్నారని ఆమె విమర్శించారు. కాపు నాయకులు ఎదగకూడదని ఉద్దేశంతోనే వంగవీటి మోహన రంగాను భూస్థాపితం చేశారని ఇలా చెప్పుకుంటూ పోతుంటే తమ స్వార్థ రాజకీయాల కోసం ఎవరినైనా భూస్థాపితం చేయడానికి చంద్రబాబు వెనుకాడ బోరని ఆమె అన్నారు. జగన్కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఏదో విధంగా ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న జగన్ లాంటి నాయకుడిని భూస్థాపితం చేయడం ఎవరికీ సాధ్యం కాదని ఆమె అన్నారు. చంద్రబాబు, గోరంట్ల, అయ్యన్నపాత్రుడు ల వ్యాఖ్యలను సుమోటోగా పరిగణించి కోర్టులు తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ మహిళ నారా భువనేశ్వరి



కాకినాడ జూన్ 20 : మహిళా లోకానికి నారా భువనేశ్వరి ఆదర్శంగా నిలిచారని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి,ఫౌండేషన్ ప్రత్తిపాడు అధ్యక్షులు కడప జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక దేవాలయాలలో నారా భువనేశ్వరి పేరు మీద ప్రత్యేక పూజలు మరియు సర్వమత ప్రార్థనలు జరిగినాయి. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు జిల్లా మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ భారీ ఎత్తున కేక్ కట్ చేసి పేదలకు లడ్డూలు పంపిణీ చేశారు. అనంతరం కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ మహిళా అధ్యక్షురాలు మరియు అడపా జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్, పలివెల లక్ష్మి రాజ్ ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 1120 రోజు పేదలకు భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పర్చిన 200 ఐదు కేజీల బియ్యం బస్తాలు, చీరలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ నారా భువనేశ్వరికి రాష్ట్ర కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా వివిధ సేవా కార్యక్రమాలు జరిగాయన్నారు. చంద్రబాబునాయుడు కొన్ని శక్తులు వల్ల లేనిపోని కేసులలో జైలు పాలైనప్పుడు భువనేశ్వరి ధైర్యంగా పోరాడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు బయటకు రావడంలో ఆవిడ కృషి వెలకట్టలేనిదన్నారు. అదే విధముగా ఇటు వ్యాపార సంస్థలో ఇటు గృహిణిగా ఇటు రాజకీయంలో భర్తకు తోడుగా అనేక విధాలుగా రాణిస్తున్న భువనేశ్వరి మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ అడపా జగదీష్ కర్రీ వీరబాబు ఎం సలీం చంద్రశేఖర్భారీ ఎత్తున మహిళా మణులు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ శాఖ అధికారులకు మంచి గుర్తింపు యిస్తుంది: తహసీల్దార్ సోమేశ్వర రావు




కృత్తివెన్ను :
మండలంలోని కృత్తివెన్ను తాహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా రెవెన్యూ సీనియర్ అధికారులకు మండల కూటమి నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్ ఆర్ ఓ సోమేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెవెన్యూ అధికారులకు మంచి గుర్తింపు లభిస్తుంది అని కొనియాడారు, అలాగే రెవెన్యూ అధికారులు కూడా పలు సమస్యలపై కార్యాలయం కు వచ్చే ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శశికుమార్, రెవెన్యూ సిబ్బంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏ ఏం సి చైర్మన్ ఒడుగు తులసీ రావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, మాట్లం సర్పంచ్ తిరుమాని పాండు, చేకూరి వెంకట్రావు, యాదిరెడ్డి కొండ తదితరులు పాల్గొన్నారు.....

## అమరావతి దేవతల రాజధాని అని ముఖ్యమంత్రి అంటున్నాడు

# నాకైతే దేవుడు కానీ, దేవతలు కానీ కనపడలేదు




అమరావతి : అమరావతి దేవతల రాజధాని అని ముఖ్యమంత్రి అంటున్నాడు. నాకైతే దేవుడు కానీ, దేవతలు కానీ కనపడలేదు. అమరావతిలో అరటి చెట్లు, కర్ర తుమ్మ చెట్లు కనిపిస్తోంది. శ్రీకాళహస్తిలో, కానిపాకంలో, తిరుపతి తిరుమల లో దేవుళ్ళు కనిపిస్తారు. అమరావతిలో ఏ దేవుడు కనిపిస్తాడో నాకైతే తెలియదు. 26 జిల్లాల ప్రజలు పన్నులు కడుతున్నారు. అది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 57 వేల కోట్ల రూపాయలు గవర్నమెంట్ గ్యారెంటీతో అప్పు తెస్తోంది.తెచ్చిన 57 వేల కోట్ల రూపాయలు డబ్బంతా ఒక్క గుంటూరు జిల్లాలోని ఖర్చు చేస్తున్నారు.కృష్ణానది తీరంలో 50 అంతస్తుల భవనాలు కట్టడం ఎలా సాధ్యం?? మూరెడు గొయ్యి తీస్తే నీళ్లు వస్తాది. ముఖ్యమంత్రికి బంధుప్రీతి ఎక్కువ. మంత్రులు అమరావతి చుట్టూ బినామీ పేర్లతో 100, 200 ఎకరాలు భూములు కొన్నారు. ఆ భూములకు విలువ పెంచేందుకు అమరావతి కట్టాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నాడు. ఆస్ట్రేలియాలో, మలేషియాలో ముఖ్య పట్టణాలు కట్టాలని అనుకుని ఫెయిల్ అయ్యారు. అమరావతిలో కూడా ఒక ముఖ్య పట్టణాన్ని చంద్రబాబు కట్టలేడు. అది సాధ్యపడదని నా అనుమానం. ముఖ్యమంత్రి చంద్రబాబు లయ తప్పాడు. దారి తప్పడు.

జీరో కరప్షన్

ఈ మధ్యకాలంలో జీరో కరప్షన్ గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడు. కానీ ఆయన సొంత నియోజకవర్గంలో కుప్పంలో, పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ ఆఫీస్ లో డబ్బు లేనిదే పనులు కావడం లేదు. 10 శాతం ఎమ్మెల్యేలు మినహా, మిగిలిన ఎమ్మెల్యేలు, మంత్రులు సంపాదనలో పడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఫెయిల్ అయ్యాడు. సూపర్ సిక్స్ అమ్ములు కావడం లేదు. మాటల ముఖ్యమంత్రే కానీ, చేతల ముఖ్యమంత్రి కాదు. చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఒక ఇల్లు కట్టుకున్నాడు. అమరావతిలో మరో ఇల్లు కట్టుకున్నాడు. కుప్పంలో ఇంకో ఇల్లు కట్టుకున్నాడు. తిరుపతిలో పేదలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే, ఆ ఇండ్లకు పసుపు రంగు వేయిస్తున్నారు. అధికారులకు స్వేచ్ఛ లేదు. చిన్న అనుమతి ఇవ్వాలన్నా అమరావతి వైపు చూస్తున్నారు. రాజకీయ పార్టీలకు మైక్ పెర్మిషన్ పోలీసులు ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం ధంసమైంది. మోడీ, చంద్రబాబు ఇద్దరూ యోగ కనిపెట్టినట్లు, ఇంకెవరు యోగా చేయనట్లు, యోగాకి పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలుకూటమి ప్రభుత్వ పాలనలో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ, మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రెండు రోజుల క్రితం కుప్పంలో ఒక వెనుకబడిన మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారు. చాలా దారుణం. అదే కుప్పం పట్టణంలో మరో ముస్లిం మహిళను కొట్టడం, తిట్టడం జరిగింది. ఈ రెండు సంఘటనలు చూసిన తర్వాత కుప్పంలో నిరుపేద మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎవరు కొట్టారు?? ఎందుకు కొట్టారు అనేది ముఖ్యం కాదు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో దారుణ సంఘటనలో మహిళలపై జరగడం దుర్మార్గం. 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా కుప్పం నియోజకవర్గానికి, చిత్తూరు జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు చేసింది ఏమిటి??ఓబీసీలకు పెద్దపీట వేశామని అంటారు. నలుగురికి పదవులు ఇస్తే బీసీలకు పెద్దపీట వేసినట్లా?? ఎంతమంది ఓబీసీలను కోటీశ్వరులను చేశారు?? ఒక్కరైనా ఉన్నారా?? ఉంటే చెప్పండి. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పేదరికం తగ్గించలేని వ్యక్తి, ఆంధ్రప్రదేశ్లో పేదరికాన్ని తీసేస్తానంటే ఎలా నమ్మాలి??కుప్పంలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?? ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.ఎస్సీలను వర్గీకరణ చేశారు. సామాజిక న్యాయం గురించి అసెంబ్లీలో గొప్పగా ఉపన్యాసం ఇచ్చారు.తెనాలిలో ఎస్సీ యువకులను పోలీసులు దారుణంగా కొట్టారు. సామాజిక న్యాయం అంటే ఇదేనా?? ఎస్సీ కార్పొరేషన్ ఎందుకు మొదలుపెట్టలేదు?? ఎస్టీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అరకులో కన్నీరు సంపద కోసం కోటీశ్వరులు కన్నేశారు. గిరిజనులను అక్కడి నుంచి తరిమేసేందుకు పురుషుల పురుషాంగాలను కోస్తున్నారు.మైనార్టీల వక్ఫ్ బోర్డ్ బిల్లుకు పార్లమెంట్లో టిడిపి మద్దతు ఇచ్చింది. ముస్లింల వ్యతిరేక చర్యకు పాల్పడింది. కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళల వ్యతిరేక ప్రభుత్వం.

# ఏర్పాట్లు మామూలుగా లేవు మరి

(మొదటి పేజీ తరువాయి)

విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివే శారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

**రూ. 62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు**

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

**వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని నిర్మించారు.

**భద్రత, పర్యవేక్షణ**

ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్ఎస్ డేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, యోగా కార్యక్రమం కోసం బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు. ఈ అపూర్వ ఘట్టం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# హైదరాబాద్ జూలో పులి పిల్లకు 'మెగా ప్రిన్సెస్' పేరు.. కారణమిదే, ఉపాసన ట్వీట్



హైదరాబాద్: హైదరాబాద్ జూ అధికారులు మెగా అభిమానులకు ఒక సర్‌ప్రైజ్ ఇచ్చారు! జూలో ఉన్న ఒక పులి పిల్లకు క్లీంకార అని పేరు పెట్టారు. ఉపాసన దీని గురించి ట్వీట్ చేస్తూ, ఆ పులి పిల్ల సంవత్సరం క్రితం చిన్నగా ఉండేదని, ఇప్పుడు చాలా సరదాగా ఆడుకుంటోందని చెప్పారు. తమ కూతురి పేరును పులి పిల్లకు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం మెగా అభిమానులను ఆనందంలో ముంచెత్తింది. హైదరాబాద్ జూ నిర్వాహకులు మెగా అభిమానులను ఖుషీ చేసే నిర్ణయం తీసుకున్నారు. జూలోని ఓ పులి పిల్లకు క్లీంకార అని పేరు పెట్టారు. దీని గురించి ఉపాసన ట్వీట్ చేశారు. ఒక సంవత్సరం క్రితం మేం చూసినప్పుడు అది చిన్న పిల్ల. ఏడాది తర్వాత ఆ పులి పిల్ల ఇప్పుడు సరదాగా గడుపుతుంది. దాని పేరు క్లీంకార. మా బిడ్డ పేరే దానికి పెట్టారు. ఇంత అద్భుతమైన నిర్ణయం తీసుకున్న హైదరాబాద్ జూ నిర్వాహకులకు నా ధన్యవాదాలు. వన్యప్రాణులు అడవిలోనే ఉండాలని మేం నమ్ముతాం. కానీ వాటిని జాగ్రత్తగా, గౌరవంగా చూసే వారికి మేం మద్దతిస్తాం అంటూ ట్వీట్ చేశారు. ఇక పులిపిల్లకు మెగా ప్రిన్సెస్ పేరు పెట్టడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బర్త్ డే గిఫ్ట్ అదిరిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక క్లీంకారకు సంబంధించి ఎంత చిన్న అప్డేట్ వచ్చినా అభిమానులు దాన్ని నిమిషాల్లోనే వైరల్ చేస్తుంటారు. ఇక తాజాగా పులి పిల్లకు మెగా ప్రిన్సెస్ పేరు పెట్టడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మెగా ప్రిన్సెస్‌కు క్లీంకార అని పేరు పెట్టినప్పుడు.. ఈ నేమ్ చాలా రోజుల పాటు ట్రెండింగ్‌లో నిలిచింది. ఈపేరుకు ఎంతో అర్థం ఉంది. దీన్ని లలితా సహస్రనామం నుంచి తీసుకున్నారు. ఇప్పుడు పులి పిల్లకు కూడా ఇదే పేరు పెట్టడం.. అది కూడా క్లీంకార పుట్టినరోజు నాడే పెట్టడంతో మెగా అభిమానులు ఫుల్లు ఖుషీ అవుతున్నారు. క్లీంకార పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు కూడా తన ఫేస్ రివీల్ చేయలేదు మెగా ఫ్యామిలీ మెంబర్స్. సెలబ్రిటీలకు ఉండే ఇబ్బందులను స్వయంగా అనుభవించిన రామ్ చరణ్ దంపతులు తమ కుమార్తెకు అలాంటి పరిస్థితి రాకూడదని కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకే ఇప్పటి వరకు కూడా తమ కుమార్తె ఫేస్ ఇంకా రివీల్ చేయలేదు. వీరు బయటకు ఎక్కడకైనా వెళ్తే.. తమ కుమార్తె ఫేస్ రివీల్ కాకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. అయితే వీరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కెమరాలు మాత్రం ఊరుకోవు.. క్లిక్‌మనిపిస్తూనే ఉంటాయి. ఇక క్లీంకార ఎప్పుడైతే తనను నాన్నా అని పిలుస్తుందో.. అప్పుడే తన ఫేస్ చూపిస్తాను అని రామ్ చరణ్ చెప్పిన సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే మెగా ప్రిన్సెస్ ఫేస్ రివీల్ కావొచ్చు అంటున్నారు ఫ్యాన్స్. ఇక సినిమాల విషయానికి వస్తేప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు.

# బోనాల జాతరకు వేళాయెరా..! ఈ ఉత్సవాలు ఏ రోజున ఎక్కడ జరగనున్నాయంటే..



అమరావతి : ఆషాడ జాతర వచ్చేస్తుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారే తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.

# బల్కంపేట ఆలయానికి కళ్లు చెదిరే విరాళం.. రూ. కోటి అందించిన నీతా అంబానీ



హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రముఖ బల్కంపేట ఆలయానికి నీతా అంబానీ భారీ విరాళం అందించారు. నగరానికి వచ్చినపుడు బల్కంపేట ఆలయాన్ని సందర్శించుకునే నీతా అంబానీ.. ఈ విరాళం ప్రకటించారు. అయితే ఈ విరాళం డబ్బులు ఆలయ ఖాతాలో జమ అయ్యాయని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి.. దాని ద్వారా వచ్చే వడ్డీతో నిత్యాన్నదానం చేస్తామని ప్రకటించాయి. హైదరాబాద్ నగరంలో ఉన్న బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానానికి రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చారు. ఈ మేరకు దేవస్థానం అకౌంట్‌లో బుధవారం డబ్బులు జమ చేశారు. తరచూ బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించే.. నీతా అంబానీ భారీగా విరాళం ప్రకటించడంతో.. దేవస్థానం అధికారులు.. వాటిని దేనికి వినియోగించాలి అనేది నిర్ణయం తీసుకున్నారు. ఈ కోటి రూపాయల విరాళాన్ని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి.. దాని నుంచి వచ్చే వడ్డీతో.. బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో రోజువారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని.. ఆలయ ఇంఛార్జ్ ఈవో మహేందర్ గౌడ్ వెల్లడించారు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో భాగంగా హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ముంబై మ్యాచ్ సందర్భంగా.. నీతా అంబానీ బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మలను దర్శించుకున్నారు. నీతా అంబానీతో పాటు ఆమె తల్లి పూర్ణిమ దలాల్, సోదరి మమతా దలాల్ కూడా బల్కంపేట దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అప్పటి ఆలయ ఈవో కృష్ణ.. నీతా అంబానీకి బల్కంపేట దేవాలయ విశిష్టతను వివరించారు. అయితే దేవస్థానం అభివృద్ధికి రిలయన్స్ గ్రూపు నుంచి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో తాజాగా బల్కంపేట ఆలయానికి నీతా అంబానీ ఈ భూరి విరాళాన్ని అందజేశారు. ప్రస్తుతం నీతా అంబానీ ప్రకటించిన విరాళం జమ అయినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తాన్ని బ్యాంకులో వేసి.. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి.. దానిపై వచ్చే వడ్డీని ఆలయంలో ఇప్పటికే కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి వినియోగిస్తామని ఆలయ ఇంఛార్జ్ ఈవో మహేందర్ గౌడ్ వెల్లడించారు. దీంతో బల్కంపేట ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్నదానం చేసేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అయితే బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిపై నీతా అంబానీ ప్రత్యేక భక్తి చూపిస్తారు. ఆమె గతంలోనూ పలుమార్లు హైదరాబాద్‌కు వచ్చినపుడు ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ ఐపీఎల్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగినపుడు.. తప్పకుండా నీతా అంబానీ మ్యాచ్‌కు ముందు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కొన్ని సందర్భాల్లో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్నప్పుడు కూడా ఆమె స్టేడియం నుంచే అమ్మవారికి ప్రార్థనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. 2019 ఐపీఎల్ ఫైనల్‌లో ముంబై ఇండియన్స్ విజయం సాధించాలని ఆమె ప్రార్థిస్తున్న ఫోటోలు, వీడియోలు అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి.

# పర్యాటక ప్రాంతంగా 58 ఎకరాల చర్లపల్లి చెరువు.. నిర్ణయం తీసుకున్న హైడ్రా..

హైడ్రా కమిషనర్ రంగనాథ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఆహ్వానంపై చర్లపల్లి చెరువును సందర్శించారు. 58 ఎకరాల ఈ జలవనరును పర్యాటక కేంద్రంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్‌ఎంసీ, జైళ్ల శాఖ అధికారులు కలిసి ఆధునీకరణపై చర్చించారు. చెరువు పరిశుభ్రత, జీవవైవిధ్యానికి అవకాశం ఉందని రంగనాథ్ ఆనందం వ్యక్తంచేశారు. ఫెన్సింగ్, కట్ట బలోపేతం, 3 కిలోమీటర్ల నడక దారి, మినీ పార్కులు, సీటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ప్రణాళికలు సిద్ధం చేశారు. డీపీఆర్ రూపొందించాలని సూచించారు. హైదరాబాద్‌లోని జలవనరుల పునరుజ్జీవనానికి, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించే లక్ష్యంతో.. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీడెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) చర్లపల్లి చెరువుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా చర్లపల్లి చెరువును సందర్శించారు. ఈ సందర్భన.. తదనంతర సమావేశం 58 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును ఆధునీకరించి పర్యాటక, విహార కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశాయి.

చెరువు పునరుజ్జీవనం..

చర్లపల్లి చెరువు దాని చుట్టూ ఉన్న పరిసరాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోలేదు. అయితే.. హైడ్రా కమిషనర్ రంగనాథ్, జైళ్లశాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అధికారులతో కలిసి ఈ చెరువు ఆధునీకరణపై సమగ్రంగా చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న నీటి ప్రవాహ మార్గాలైన 'ఇన్‌లెట్', 'అవుట్‌లెట్'లను పరిశీలించిన రంగనాథ్.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటం, జీవవైవిధ్యానికి గణనీయమైన అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది పర్యావరణ పరిరక్షణకు, స్థానిక జీవావరణ వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా.. చర్లపల్లి చెరువు చుట్టూ బలోపేతమైన కట్టను నిర్మించి, పకడ్బందీగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. ఇది ఆక్రమణల నుంచి చెరువును కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో స్థానికులకు ఒక సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది.

పర్యాటక, విహార కేంద్రంగా చర్లపల్లి చెరువు..

చర్లపల్లి చెరువును కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా.. ఒక ఆకర్షణీయమైన పర్యాటక, విహార కేంద్రంగా అభివృద్ధి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా.. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి (వాకింగ్ పాత్‌వే) ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా.. చెరువు పరిసరాల్లో అందమైన మినీ పార్కులు, విశాలమైన పచ్చదనం కోసం చెట్లు, సందర్శకుల కోసం సౌకర్యవంతమైన సీటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఇవన్నీ పూర్తయితే చర్లపల్లి చెరువు కేవలం స్థానికులకు మాత్రమే కాకుండా.. హైదరాబాద్ నగరవాసులకు ఒక ముఖ్యమైన విహార కేంద్రంగా మారుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

హైడ్రా తెచ్చిన సంబురం.. పండగే పండగ..

చెరువు అభివృద్ధికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఈ డీపీఆర్ ప్రాజెక్టు అమలు, నిధుల వినియోగం, కాలపరిమితిపై స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తుంది. చర్లపల్లి చెరువు ఒక గొలుసుకట్టు చెరువుల వ్యవస్థలో భాగం. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట వంటి చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. అంతేకాకుండా.. చెరువుకు మురుగు నీరు కలవకుండా నిరోధించడానికి ఒక ప్రత్యేక డైవర్షన్ నాలా కూడా ఉంది. ఇది చెరువు నీటి స్వచ్ఛతను కాపాడుతుంది.



కార్పొరేట్ సామాజిక బాధ్యత, భాగస్వామ్యం..

ఈ ప్రాజెక్టు అమలుకు నిధుల సేకరణలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. చర్లపల్లి ప్రాంతంలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ చెరువు అభివృద్ధి కోసం జూ= కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా తెలిపారు. ఇది ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. పారిశ్రామిక సంస్థలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, స్థానిక పర్యావరణ పరిరక్షణకు, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ముందుకు రావడం ప్రశంసనీయం. చర్లపల్లి చెరువు పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ నగరంలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, పౌర సౌకర్యాల పెంపుదలకు ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

# ఖరీదైన మద్యం అని లొట్టలేస్తున్నారా.. జాగ్రత్త మీరు తాగేది చీప్ లిక్కర్ కావొచ్చు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఓ వ్యక్తి ఖరీదైన మద్యం సీసాల్లో తక్కువ ధర మద్యం నింపి అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్నాడు. అతడి కదలికలపై అనుమానం వచ్చి ఆరా తీయడంతో అతడి గుట్టు రట్టయ్యింది. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి చేసి కల్తీ మద్యం సీసాలను, ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అసలు ఈ మోసగాడు ఎలా పట్టుబడ్డాడు? అతడి మోసాలు ఎలా సాగాయి? అనే మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవండి. ఆహార ప్రియుల మాదిరే మందు బాబులకు కూడా వేర్వేరు రుచులుంటాయి. రోజు తాగడానికి మద్యం లభిస్తే చాలు.. అది ఖరీదైందా.. చీప్ లిక్కరా అనే తేడాలు వారికి అనవసరం. తాగేందుకు మందు దొరికితే చాలు. కానీ కొందరు మాత్రం కేవలం కాస్ట్లీ మద్యమే కావాలంటారు. కుదిరితే రోజు..లేదంటే అప్పుడప్పుడైనా ఖరీదైన మద్యం సేవించాలని ఆశపడతారు. ఇక ఎవరైనా కాస్ట్లీ లిక్కర్ బ్రాండ్స్‌ను తక్కువ ధరకు ఇస్తే.. ఎగబడతారు. ఈ వీక్నెస్‌ను తన ఆదాయంగా మార్చుకున్నాడో వ్యక్తి. ఇంకేముందు ఆలోచన రావడమే తరువాయి.. దాన్ని అమలు చేసే పనిలోకి దిగాడు. ఖాళీ అయిన ఖరీదైన మద్యం బాటిళు సేకరించి.. వాటిలో చీప్ లిక్కర్ నింపి కొత్త వాటిగా ప్యాక్ చేసి.. ఖరీదైన మద్యంగా అధిక ధరకు వాటిని అమ్మసాగాడు. అయితే అతడి మీద అనుమానం వచ్చి ఆరా తీయడంతో ఈ చీప్ దందా వెలుగులోకి వచ్చింది.




ఆ వివరాలు. ఖాళీ అయిన ఖరీదైన మందు బాటిళ్లను సేకరించి.. దానిలో చీప్ లిక్కర్ నింపి.. భారీ ధరకు కల్తీ మద్యాన్ని అమ్ముతున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్‌డీ టీమ్ అదుపులోకి తీసుకుంది. వారు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కాచిగూడ పరిధి ఉస్మాన్‌సాగర్‌కు చెందిన గౌరికి శ్రీనివాస్ అనే వ్యక్తి.. ఖాళీ అయిన ఖరీదైన మద్యం బాటిళ్లు సేకరించి.. వాటిలో చీప్ లిక్కర్ నింపి.. కాస్ట్లీ మద్యం పేరుతో ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు. గత రెండు, మూడేండ్లుగా ఇదే పని చేస్తూ.. మద్యం ప్రియులను మోసం చేస్తున్నాడు. ఖరీదైన మద్యం బాటిళ్ల సేకరించడం కోసం శ్రీనివాస్ కాస్త డబ్బులున్నవారు నిర్వహించే పార్టీలకు వెళ్లేవాడు. అక్కడ ఖాళీ అయిన ఖరీదైన మద్యం బాటిళ్లను సేకరించి ఇంటికి తీసుకు వచ్చేవాడు. ఆ తర్వాత వాటిల్లో చీప్ లిక్కర్ నింపి.. అదే కాస్ట్లీబ్రాండ్ పేరుతో అమ్ముతూ మందు బాబులను మోసం చేస్తూ వస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా శ్రీనివాస్ చేసే పనులపై అనుమానం రావడంతో.. అతడి గురించి ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈక్రమంలో ఎస్‌టీఎఫ్‌డీ టీమ్ సీఐ నాగరాజు తన బృందంతో ఉస్మాన్‌నగర్ పల్టాన్ రోడ్డులోని శ్రీనివాస్ నివాసంపై దాడి చేశారు. అతడి వద్ద నుంచి ఏడు కల్తీ మద్యం బాటిళ్లు, 106 ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతడి ఇంట్లో అప్పటికే 100 పైపర్, షివాస్ రీగల్ వంటి ఖరీదైన బాటిళ్లలో తక్కువ ధర మద్యాన్ని నింపి ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు శ్రీనివాస్‌తో పాటుగా అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బాటిళ్లను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు.

# ట్రైన్‌లో బ్యాగ్ దొంగతనం.. కట్ చేస్తే, తుప్పల్లో దొరికింది.. అసలు ఎలా గుర్తించారంటే



అమరావతి : రైలు ప్రయాణం ఒక చక్కని అనుభూతి.. ప్రతి ఒక్కరూ రైలు ప్రయాణాన్ని ఇష్టపడతారు.. ఇలా రైలు ప్రయాణం ద్వారా.. సుదూర ప్రాంతాలను సైతం ఉత్సాహంగా, ఉల్లాసంగా చేరుకుంటారు. రైలు తమని భద్రంగా గమ్యానికి చేరుస్తుందని ఓ నమ్మకం.. అందుకే.. మహిళలు, పిల్లలతో కుటుంబమంతా రైలు ప్రయాణం చేస్తారు.. ఇలాంటి తరుణంలో రైలులో ప్రయాణికులను టార్గెట్ చేసి దొంగలు రెచ్చిపోతుంటారు.. ఇలాంటి చోరీ ఘటనలు చాలానే ఉన్నాయి.. ప్రయాణికుల బ్యాగ్‌లు, బంగారం చోరీ చేసి అక్కడి నుండి మెల్లగా జారుకుంటారు.. మరికొందరైతే.. బ్యాగ్ లను ట్రైన్ బయటకు విసిరి వేసి.. తరువాత స్టేషన్‌లో దిగి బ్యాగ్ ను తీసుకుని వెళ్ళిపోతుంటారు.. అయితే.. తాజాగా రైలులో దొంగిలించి బయటకు విసిరేసిన బ్యాగును పోలీసులు బాధితురాలుకు అప్పగించిన ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.వివరాల ప్రకారం.. హైదరాబాద్ గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాథోడ్ సురేష్ సతీమణి సంధ్య బుధవారం ఉదయం విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో విజయనగరం వెళ్తున్నారు. ఈ క్రమంలో రైలు బోగిలో ఎక్కిన అగంతకుడు ఆమె బ్యాగును మెల్లగా తస్కరించాడు. ఆ తర్వాత.. బ్యాగును రైలు నుంచి బయటకు విసిరేసాడు. బ్యాగులో విలువైన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, పలు వస్తువులు ఉన్నాయి. బ్యాగ్ కనిపించకపోవడంతో విషయాన్ని బాధితురాలు భర్త సురేష్‌కు మరో ఫోన్ ద్వారా అందించింది.దీంతో ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బ్యాగులో ఉన్న ఫోన్ సిగ్నల్ ద్వారా ఆకివీడు చెరుకువాడల మధ్య బ్యాగు ఉన్నట్లు గుర్తించారు. సమాచారాన్ని ఆకివీడు ఎస్సై హనుమంతు నాగరాజుకు అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ సిబ్బందిని అప్రమత్తం చేశారు ఆకివీడు ఎస్సై నాగరాజు.. ఆకివీడు నుండి చెరుకువాడ వరకు ట్రాక్ వెంబడి వెతుకులాట ప్రారంభించారు.కానిస్టేబుల్ శివ, విజయ్ చెరుకువాడ దగ్గర బ్యాగును గుర్తించారు. బ్యాగులో బంగారు నగలు, విలువైన వస్తువులతో పాటు సెల్‌ఫోన్ ఉన్నాయి. అనంతరం బ్యాగు బాధితురాలుకు అందజేశారు. అయితే. వెంటనే స్పందించి.. బ్యాగును గుర్తించిన ఎస్సైను సిబ్బందిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. రైలు ప్రయాణం చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

# కాశీ విశ్వనాథ ఆలయంలో శ్రావణ సన్నాహాలు..

## ప్రోటోకాల్ దర్శనంపై నిషేధం, ప్రత్యేక్ష దర్శన సౌకర్యం..



న్యూఢిల్లీ : ఉత్తరాదిలో హిందూ నెల పౌర్ణమి తిథి నుంచి పౌర్ణమి తిథి వరకూ నెల రోజులుగా పరిగణించబడుతుంది. ఈ నేపథ్యంలో జూలై 11వ తేదీ నుంచి శ్రావణ మాసం ప్రారంభం కానుంది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయం అధికారులు శ్రావణ మాసం ఏర్పాట్లకు సంబంధించి పరిపాలన సమావేశం నిర్వహించింది. సమావేశంలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి శ్రావణ మాసంలోని అన్ని రకాల ప్రోటోకాల్ దర్శనాలపై పూర్తి నిషేధం విధించాలని సమావేశంలో నిర్ణయించారు. కాశీ ప్రజలకు, భక్తులకు ఉదయం నాలుగు నుంచి ఐదు గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు శకట దర్శన సౌకర్యం లభిస్తుంది. అయితే శ్రావణ మాసంలోని సోమవారం, ఇతర పండుగల సమయంలో మాత్రం ఈ శకట దర్శనం ఉండదు.మహా కుంభమేళా మాదిరిగానే శ్రావణ మాసంలో విశ్వనాథ ఆలయానికి వెళ్ళే సామాన్య భక్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆలయ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. భక్తులు ఖాళీ కడుపుతో క్యూలో నిలబడకూడదు.. ఎందుకంటే ఎక్కువ రద్దీ కారణంగా.. విశ్వనాథుని దర్శనానికి ఎక్కువ సమయం పట్టవచ్చు.. ఇది ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కనుక భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు.ఈ క్యూలో ఈ వస్తువులు నిషేధం ఆలయంలోకి అడుగు పెట్టే ముందు.. క్యూలో నిలబడే భక్తులు కొన్ని వస్తువులను తీసుకుని రావద్దని ఆలయ సిబ్బంది భక్తులకు సూచించారు. నిషేధించిన వస్తువులను అంటే డిజిటల్ గడియారాలు, మొబైల్స్, ఇయర్‌ఫోన్‌లు, పొగాకు, మత్తు పదార్థాలు, సౌందర్య సాధనాలు, పెద్ద బ్యాగులు వంటి వాటిని విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోకి తీసుకెళ్లడానికి వీలు లేదు. ఈ వస్తువులను తీసుకుని భక్తులు క్యూలో నిలబడకూడదని కూడా ఆదేశించారు.

# రైల్వేస్టేషన్ దగ్గర తేడాగా కనిపించిన నలుగురు వ్యక్తులు.. అనుమానంతో చెక్ చేయగా..




విశాఖపట్నం: వైజాగ్ టు కేరళ వయా రేణిగుంట.. అక్రమ రవాణాకు రైల్వే స్టేషనే అడ్డా.. అక్రమ రవాణాకు ఈజీ వే గా మార్చుకున్న కొన్ని ముఠాలు.. గత కొంతకాలంగా పెద్ద ఎత్తున గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాయి. దీనిపై నిఘా పెంచిన పోలీసులు.. గంజాయి ముఠాల భరతం పడుతున్నారు. ఇందులో భాగంగానే రేణిగుంట జంక్షన్ పై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగుతున్నాయి. ఒరిస్సా, బరంపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అరకు ఏజెన్సీ ప్రాంతాల నుంచి వస్తున్న గంజాయి ముఠాలపై ఫోకస్ పెట్టిన పోలీసులు.. స్మగ్లర్ల పై కొరడా ఝుళిపిస్తున్నారు. రైళ్లలో సిబ్బంది కొరతతో తనిఖీలు అంతంత మాత్రమే ఉండడంతో స్మగ్లింగ్ కు సేఫ్ గా మార్చుకున్న గంజాయి ముఠా.. రేణిగుంట జంక్షన్‌లో అడ్డంగా దొరికి పోతున్నారు. ఇందులో భాగంగానే రేణిగుంట అర్బన్ పోలీసులు రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఏ మాత్రం అనుమానం వచ్చినా.. అందరినీ తనిఖీ చేస్తున్నారు. ఇలా నిన్న రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో కార్ పార్కింగ్ సమీపంలో అనుమానితుల్ని నలుగురిని గుర్తించారు. వారి వాలకం వేరుగా ఉండడంతో అనుమానం వచ్చి తనిఖీలు చేశారు. ఈ క్రమంలో వారి నుంచి పెద్ద ఎత్తున గంజాయ్ స్వాధీనం చేసుకున్నారు.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంజాయితో పట్టుబడ్డ నలుగురు పలు ప్రాంతాలకు చెందిన వారుగా గుర్తించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన భరత్, దినేష్, నితీష్, ఒరిస్సాకు చెందిన జోగిందర్‌లను అరెస్టు చేశారు. పట్టుబడ్డ నలుగురులో ఇద్దరు మైనర్లు కాగా మరో ఇద్దరు మేజర్లుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**శ్రీకాళహస్తిలో మరొకరు అరెస్ట్..**

ఇక టెంపుల్ టౌన్ శ్రీకాళహస్తిలో గంజాయి అక్రమ వ్యాపారం పై ఫోకస్ పెట్టిన పోలీసులు స్మగ్లర్ల పని పడుతున్నారు. రెండు నెలల క్రితం నమోదైన గంజాయి కేసులో తమిళనాడుకు చెందిన గోకుల్ కృష్ణన్ ను అరెస్ట్ చేశారు. శ్రీకాళహస్తి టూ టౌన్ పిఎస్ పరిధిలో గంజాయి తరలిస్తూ పరారైన నిందితుడిని పిటి వారెంట్ పై పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నై సెంట్రల్ జైలులో పలు కేసుల్లో నిదితుడిగా శిక్ష అనుమావిస్తున్న గోకుల్ కృష్ణన్ ను పీటీ వారెంట్ పై తీసుకొచ్చి శ్రీకాళహస్తి కోర్టులో పోలీసులు హాజరు పరిచారు.

# త్వరలోనే రాష్ట్రంలో మరో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్..అక్కడ ఏర్పాటుకు స్థల పరిశీలన

న్యూఢిల్లీ : గడచిన కొన్నేళ్లుగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ లోని బాలాపూర్ లో ఈ క్షిపణుల తయారీ యూనిట్ నెలకొల్పబడి ఉంది. దీన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే ఈ నెల 18న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్న నేపథ్యంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను సైతం విస్తరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.అలా సమావేశం ముగిసి మూడు రోజులు గడవకు ముందే బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు.డీఆర్‌డీఎల్ జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా, జైతీర్థ్ జోషి,డీఆర్‌డీఎల్ డైరెక్టర్ డా,జీ.ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా, జీ. ఎ.ఎస్ సాంబశివప్రసాద్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులోని భూముల పరిశీలించారు. వీరికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూధన్ రెడ్డి సైతం భూముల పరిశీలనలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయి. అయితే పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు చెప్పారు.ఇక తాజా స్థల పరిశీలనతో హైదరాబాద్ %-% బెంగళూరు డిఫెన్స్ కారిడార్ మళ్ళీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం స్థల పరిశీలన జరిగిన ప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు జరిగితే డిఫెన్స్ కారిడార్ కు వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మిస్సైల్ కు అవసరమయ్యే విడిభాగాలు తయారీకి సంబంధిత ఎంఎస్ఎంఈ పరిశ్రమలు అవసరం ఉంటుంది. దీంతో ఇలాంటి వాటితో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే ఆస్కారం ఉంది.ఇక బ్రహ్మోస్ క్షిపణిని భారత




బ్రహ్మాస్త్ర గా భావిస్తారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి. తక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రువుల యాంటీ మిస్సైల్ సిస్టమ్ లకు దొరక్కుండా దూసుకుపోతాయి. బ్రహ్మోస్ క్షిపణుల్లో నాలుగు రకాలు భారత్ వద్ద ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలం, ఆకాశం నుండి ఉపరితలం, సముద్రం నుండి ఉపరితలం, నీటి అడుగు నుంచి అంటే జలాంతర్గాముల నుంచి ఉపరితలానికి ప్రయోగించగలవి. ఈ బ్రహ్మోస్ క్షిపణులు ధ్వని వేగం కంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతాయి.

# అందుకు మేం రెడీ.. బనకచర్ల వివాదంపై రేవంత్‌కు ఇచ్చి పడేసిన సీఎం చంద్రబాబు!

అమరావతి :ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బనకచర్ల ప్రాజెక్టు పైన, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గోదావరి, కృష్ణ నీటి వనరుల వినియోగం పైన తలెత్తుతున్న వివాదాల పైన స్పందించారు. సముద్రంలో కలిసే నీళ్లను వాడుకోవడం పైన తెలంగాణ రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేయడానికి సీఎం చంద్రబాబు తప్పు పట్టారు. అసలు ఇందులో తప్పేముందో చెప్పాలని చంద్రబాబు ప్రశ్నించారు.



**గొడవ పడితే ఎవరికి లాభం : సీఎం చంద్రబాబు**

నీళ్ల కోసం రెండు రాష్ట్రాలు గొడవ పడితే చివరికి ఎవరికి లాభం జరగదని చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. పరస్పర అవగాహనతో నీటిని వినియోగించుకోవాలని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కృష్ణా నదిలో కొంత నీటి కొరత కారణంగా గోదావరి నుంచి నీటిని తరలించాల్సిన అవసరం తలెత్తిందని, పోలవరం మినహా గోదావరి నదిపై ఉన్న చాలా ప్రాజెక్టులకు అధికారిక అనుమతులు లేవన్న సంగతి కూడా చంద్రబాబు గుర్తు చేశారు.

**రాష్ట్రాల మధ్య శాంతియుతంగా సహకార దృక్పథం ఉండాలి**

అయితే కొత్త ట్రిబ్యునల్ ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వాటా మేరకు మాత్రమే తాము నీటిని వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తుందని చంద్రబాబు వెల్లడించారు. బనకచర్ల విషయంలో అనవసరపు రగడ చేయడం మంచిది కాదని, రాష్ట్రాల మధ్య శాంతియుతంగా సహకార దృక్పథంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**కేంద్ర స్థాయిలో చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నాం**

అవసరం అనుకుంటే ఈ అంశం పైన ఢిల్లీకి వెళ్లి కేంద్ర స్థాయిలో చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు ప్రకటించారు. ఇద్దరుమూ కలిసి ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వంటి నీటి ప్రాజెక్టుల పైన తెలంగాణ ప్రభుత్వం సంయమనం పాటించాలని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటేనే మంచిదని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**ఏపీ, తెలంగాణ రెండు నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన ఆశయం**

రెండు రాష్ట్రాలకు గొడవపడడం అంటే ప్రజలను మోసం చేయడమేనన్నారు. కాళేశ్వరం కట్టుకున్నప్పుడు తాము అడ్డు చెప్పలేదని దేనికైనా చట్టబద్ధత కావాలంటే కేంద్రం వద్ద కూర్చుని మాట్లాడుకుందామని చంద్రబాబు అన్నారు. మనం మనం తిట్టుకుంటే రాజకీయం చేయాలని చూసేవారు చాలామంది ఉంటారని పేర్కొన్న చంద్రబాబు ఎవరికి అవకాశం ఇవ్వద్దని సూచించారు. ఏపీ, తెలంగాణ రెండు నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన ఆశయమని, అదే బాటలో అభివృద్ధి పదంలో ముందుకు నడవాలన్నారు.

**కూర్చుని చర్చించి సమస్య పరిష్కరిద్దాం**

గోదావరిలో చాలా నీళ్లు ఉన్నాయని ఎవరి ఓపికను బట్టి వారు వాడుకోవచ్చని 3000 టీఎంసీల నీళ్లు ఏటా సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయని, తెలంగాణ ఎంత వాడుకున్నా 100 టీఎంసీలు వాడుకోగలరు అని, ఏపీ వాడుకున్నా మరో వంద టీఎంసీలు వాడుకోగలదు అని దీనిపైన రాద్ధాంతం దేనికని చంద్రబాబు ప్రశ్నించారు. కూర్చుని చర్చించుకుని సమస్యను సానుకూలంగా పరిష్కరించుకుందాం అని సూచించారు.

# India's royal: Distorted past, erased legacy

This persistent typecasting of erstwhile princely states not only disregards their diverse contributions to the nation, but also reveals the broader danger of allowing pop culture, politics, and prejudice to hijack historical truthSocial historian Philip Jordan sagely notes, "History is an aggregate of half-truths, semi-truths, fables, myths, rumours, prejudices, personal narratives, gossip and official prevarications". This truism insists that the wider understanding of history is always subject to cherry-picking by those with the "monopoly of the narrative" to frame a certain narrative that they prefer.

Anyone (or any side) can be made to look like a saint or sinner, depending on who gets to define "history". In a 5000-year-old civilisation given to many dark corridors of ravages and societal wounds, it is only natural that certain perceptions (not necessarily truths) have evolved.These perceptions can be further preyed upon to stitch stereotypes — therefore care and sensitivity to avoid demonising any individual, community, or set of "types" is imperative. The Indian Constitution further articulated provisions that insisted on the equality of all without any form of discrimination.Therefore, Article 14 on Equality of Law, Article 15 on Prohibition of Discrimination, Article 16 on Equality of Opportunity in Public Employment, Article 17 on Abolition of Untouchability, Article 18 on Abolition of Titles etc., all put the citizenry on equal footing with no allowance for any further disparagement of any.Sadly, from unhinged politicians, toxic clergy (from all religions), amoral media hawks, regional/ethnic supremacists, to even the entertainment honchos in the Film Industry, all partake in the stereotyping route to fructify their selfish objectives, without considering their impact on the larger society.This insensitivity perpetuates dangerous and unfair stereotypes. The entertainment industry is rife with the image of fierce gun-wielding Thakurs, money-lending Mahajans, comical Sardars, heavily accented Gorkha watchmen et al. That these stereotypes denote real-time people from societal/ethnic/religious groupings who may or may not subscribe to such occupations or characterisation, is regrettably ignored.Democracy is a double-edged sword that cuts both ways — at one end, it asserts the equalising push of constitutionality, and at the other end, it puts those in the "minority" (any stereotyped grouping) at the risk of ridicule, especially if such a group does not have the adequate numbers to fight back. For such a "minority" group, even the newfound "cancel-culture" is meaningless and inefficacious. Such an aggrieved group finds itself struggling to nuance a narrative that is so one-sidedly simplistic, and detrimental to its perceptions. One such group given to lazy generalisation, mockery, and derision, is the erstwhile "Royals", representing the 565 odd Princely States (pre-independence) or their minor feudatories. The common perception about them still veers around being trapped in the past and living debauched and decadent lives.Supposedly handlebar-moustached men of the group still drive around in open jeeps with the demure ladies with their heads covered in French Chiffon sarees and Basra pearls tinkering around, demurely! This wholly inadequate and reductive image harks back to the times of Life magazine published in 1947 which noted the Maharajas to have "11 titles, three uniforms, 5.8 wives, 12.6 children, five palaces, 9.2 elephants, and not less than 3.4 Rolls Royce cars"!While the essential reality has evolved to far more egalitarian moorings, the stereotypes persist. That there is a new breed of overentitled and affluent 'Maharajas' (from the world of politics, industry captains and even entertainment czars) — yet the surname of most villains in films is still suffixed with "Singh"!In a shocking portrayal of stereotyping a community, the 1992 film Jo Jeeta Wohi Sikandar featured two colleges representing contrasting social classes, values, and conduct: Rajput College and Model College.

# Recognising Climate Refugees on World Refugee Day

India is already seeing millions displaced by floods, droughts, cyclones, and desertification. Yet, these climate refugees remain legally unrecognised and politically ignored. It's time the nation confronts this growing humanitarian crisisAs the global community marks World Refugee Day on June 20, it is appropriate to contemplate the challenges endured by millions forced to leave their homes due to conflict, violence, or persecution. Nevertheless, there exists another urgent crisis that often remains unnoticed — the increasing number of people displaced not by war, but by the harsh realities of climate change. These individuals, known as climate refugees, remain outside the purview of international refugee law; however, their numbers are escalating at an alarming rate. For a nation like India, which is acutely vulnerable to climate-induced disasters, acknowledging and addressing this issue is both a moral obligation and a crucial aspect of policy formulation.Climate refugees are those compelled to migrate due to environmental changes, such as rising sea levels, severe flooding, prolonged droughts, cyclones, and desertification. However, within the current international legal framework, particularly the 1951 UN Refugee Convention, these individuals are not officially recognised as refugees. The Convention primarily addresses those fleeing persecution based on race, religion, nationality, political beliefs, or membership in a particular social group. Consequently, those displaced by climate events find themselves in a legally uncertain position. Since the majority of them migrate internally rather than crossing international borders, they do not qualify for traditional refugee protection, complicating efforts to support them.Globally, the extent of displacement caused by climate change is already staggering. According to the Internal Displacement Monitoring Centre, approximately 14 million people in India were displaced due to extreme weather events in 2020 alone. Between 2015 and 2024, over 32 million individuals in India were compelled to move due to disasters, making the country one of the top three nations most affected by climate-induced displacement, alongside China and the Philippines. The World Bank estimates that by 2050, up to 143 million people in Sub-Saharan Africa, South Asia, and Latin America could become internal climate migrants, with India projected to represent a significant portion of this figure due to its large and climate-sensitive population.A notable case that gained global attention involved Ioane Teitiota from Kiribati, a Pacific island nation facing the threat of rising sea levels. Teitiota sought asylum in New Zealand, claiming that environmental degradation endangered his life. Although his initial application was denied, the UN Human Rights Committee subsequently ruled that Governments should refrain from returning individuals to nations where climate change poses a risk to their right to life. While this ruling lacks legal enforceability, it has set an important precedent and underscored the urgent need for a broader interpretation of refugee protections relating to climate change.India's vulnerability to climate change is intricately linked to its geography, socio-economic conditions, and reliance on industries vulnerable to climate impacts, such as agriculture, fisheries, and forestry. Areas like Odisha and West Bengal are addressing the threats posed by rising sea levels and saltwater intrusion, complicating agricultural and fishing activities. In the Himalayan region and Northeast, unpredictable rainfall, glacial melting, and frequent flash floods are compelling people to leave their residences in search of safer livelihoods.Ongoing droughts in Maharashtra and Gujarat are driving rural families toward urban areas, where they often end up in overcrowded slums lacking access to essential services. Annual floods in Bihar, Uttarakhand, and Assam displace thousands and cause significant damage to homes and infrastructure. Likewise, in coastal regions like Kerala and Tamil Nadu, displacements resulting from cyclones are becoming increasingly common. In Rajasthan and certain regions of Madhya Pradesh, advancing desertification is rendering extensive areas increasingly uninhabitable.Despite these realities, India does not yet have a specific legal or policy framework to tackle displacement triggered by climate change. Although the 2008 National Action Plan on Climate Change presents strategies for sustainable development, it does not directly address



the issue of human mobility. The National Disaster Management Authority (NDMA) includes displacement as part of its disaster response strategies; however, there is a deficiency in actionable plans, financial support, and sustainable rehabilitation methods. In 2022, a private member's bill — the Climate Migrants (Protection and Rehabilitation) Bill was introduced in Parliament. This bill sought to create a framework for the identification, protection, and rehabilitation of those impacted by climate change, but unfortunately failed to gain traction and lapsed without further debate.The lack of legislative progress highlights the minimal political focus on this critical issue. India needs to act promptly and with determination. Primarily, it is crucial to establish a comprehensive national policy framework that specifically addresses migration caused by climate factors. A well-defined policy would clarify responsibilities, identify populations at risk, and lay the groundwork for institutional support and resettlement. In the absence of legal recognition, climate migrants remain unacknowledged, making them susceptible to exploitation, discrimination, and neglect. Moreover, enhancing local and regional adaptation efforts is vital to mitigate forced migration. Focused investments in climate-resilient infrastructure, sustainable job opportunities, and early warning systems are essential for at-risk communities. By strengthening local resilience, the necessity for migration can be reduced while ensuring that urban and peri-urban areas accommodating climate migrants are adequately equipped with housing, sanitation, healthcare, and strategies for disaster risk reduction.Lastly, India ought to establish a dedicated fund for climate refugees and displaced individuals. Unlike traditional disaster relief funds that focus on immediate responses, this fund should promote long-term rehabilitation, skill development, social integration, and infrastructure improvements in resettlement areas. Collaborations between the public and private sectors, international technical support, and contributions from global climate funds could greatly assist in realising this initiative. The global community has started to acknowledge the urgent threat posed by climate-driven migration; however, the responses undertaken remain fragmented and insufficient.Reports from the Intergovernmental Panel on Climate Change (IPCC) have consistently emphasised South Asia as one of the regions most vulnerable to climate change. The repercussions for India will encompass not just environmental concerns, but also economic, social, and political challenges, as climate-induced displacement could strain urban infrastructure, exacerbate inequality, and heighten tensions in already fragile areas.World Refugee Day, with this year's theme of "Solidarity with Refugees," serves as an important reminder of our collective responsibility to help those who have been forced to leave their homes, communities, and sources of livelihood. Although the historical emphasis has been on individuals fleeing from conflict and persecution, it is crucial that we now expand our compassion and recognition to include those displaced by climate change. Climate refugees are not merely victims; they are resilient individuals facing the consequences of a crisis they did not create. As the impacts of climate change intensify, India must take the initiative. It is essential to widen the national dialogue on displacement to specifically acknowledge climate refugees and ensure that our policies, legal frameworks, and institutions adapt to address this emerging humanitarian issue. By taking these steps, India can turn solidarity into meaningful action, demonstrating leadership in response to one of the most urgent global challenges of our time. Protecting the rights and dignity of individuals affected by climate change is not only a moral obligation but also a reflection of our shared humanity.

# Elon Musk Is Drugged: What Did The Results Say?



It is a fact that Elon Musk is one of the most controversial and also the debated individuals in the global political arena. After his historic involvement in the electoral campaign in the United States, he became one of the biggest global icon.Coming to the topic, now, there have been certain media speculations about the possible drugging activity involving Elon. He had a pretty strong reaction to the same.Elon Musk has once again challenged media reports accusing him of drug use by releasing a fresh drug test report. The controversy started after The New York Times published an article claiming that Musk regularly used ketamine and other substances during the 2024 Trump campaign. In response, Musk underwent a urine drug test on June 11 at a lab in Austin, Texas.The test checked for multiple substances, including ketamine, ecstasy, cocaine, amphetamines, LSD, and fentanyl. On June 17, Musk posted the negative results on social media with a simple "lol" caption, suggesting that the accusations were baseless.Not stopping there, on June 19, Musk renewed his attack on the media by re-posting the test results and directly calling out The New York Times and The Wall Street Journal. He labeled them "fake journalists" and challenged them to take similar drug tests and share their results publicly.However, some critics pointed out that urine tests only detect recent drug use, typically within the last 2 to 10 days. They argue that a more reliable method, like a hair follicle test, could provide a clearer picture of long-term substance use. The debate continues as Musk remains firm in defending his reputation.

# Why did Jagan replicate Pushpa mannerism?



The former chief minister of Andhra Pradesh YS Jagan is usually very dynamic and attractive when it comes to addressing Media conferences and the same was on full display today. Jagan was absolutely in his element as he delivered a knock-out speech in front of the Media.One of the principal narratives carried by Jagan during his Media confidence today is the replica of the Pushpa mannerism, which was already emulated in the posters that were carried at his meeting yesterday. Incidentally, unexpected posters like "Rappa Rappa" We are seen at the public meeting held by YS Jagan yesterday and this led to intense backlash from the incumbent NDA government. However, Jagan appeared to be least bothered about this detrimental comments from the incumbent government as he validated his stance. "What is wrong in using Pushpa dialogue? Are we living in a democracy? What is so wrong about using a film dialogue for a political campaign?".Jagan was absolutely dismissive with his response as he fully backed the actions of his party men. And on top of that, he even did the famous Pushpa mannerism by gesturing with his beard.Jagan was surprisingly dynamic at the Media conference today as he appeared not to have any filters while addressing several crucial topics.

# India's New Titans of Wealth: 2025

Anant and Akash Ambani, from Reliance Industries, have topped the list of India's wealthiest individuals with a combined fortune of ?3.59 lakh crore. Isha Ambani is recognised as the richest woman in business, with a net worth of ?3.58 lakh crore, ranking her third overall. This information comes from the 360 ONE Wealth Creators List 2025, compiled in collaboration with CRISIL.The list includes 2,013 individuals, each possessing at least ?500 crore in assets. Collectively, their wealth amounts to ?100 lakh crore, which is about one-third of India's GDP. The median net worth among these individuals stands at ?1,423 crore. Following the Ambanis are Vinodbhai, Gautambhai, and Rajesh Adani from the Adani Group, with fortunes of ?2.72 lakh crore, ?2.48 lakh crore, and ?2.16 lakh crore respectively.

Young Wealth Creators and Industry Insights

A notable trend is the emergence of young Indian wealth creators; 143 individuals on the list are under 40 years old. Shashvat




Nakrani, aged 27 and co-founder of BharaPe, is the youngest among them. Promoters from Reliance, Adani, and Tata Group contribute nearly 24% to the total promoter wealth estimated at ?36 lakh crore.The top 50 business houses account for 59% of the total wealth on this list. Reliance and Adani Enterprises alone hold a significant share of 12%. Among first-generation billionaires under 40 years old, digital disruptors are prominent; 46% have amassed wealth through online platforms.

Sectoral Contributions to Wealth

Approximately 60% of this new wealth originates from sectors like fintech, e-commerce, edtech, and investment platforms such as Zerodha and Upstox. Swiggy and PhysicsWallah also contribute significantly. In terms of industries driving wealth creation, pharma leads with 174 billionaires followed by financial services (158) and IT (134).Banking, telecoms, and aviation sectors generate the highest per capita wealth. Geographically speaking, Mumbai remains India's financial hub with 577 wealthy individuals controlling 40% of total wealth. New Delhi accounts for 17%, Bengaluru for 8%, while Ahmedabad holds a share of 5%.

Women Leaders in Business

The list highlights the presence of women leaders in business growth; it features 72 women founders actively contributing to their respective fields. This representation underscores their growing influence in shaping India's economic landscape.This comprehensive report provides insights into India's evolving economic dynamics by highlighting key players across various sectors contributing significantly to national prosperity

# What Are New Visa Policies After Social Media Vetting?

Donald Trump administration in the United States has come with its own set of regulations on the issuance of new student visa, and the same can be understood from the fact that certain restrictions were placed on new visas these days.Coming to the topic now, the U.S. government has resumed issuing student visas (F, M, and J categories) after a temporary halt in May. As part of this process, they have now made social media screening mandatory for all applicants.According to a new directive sent to all embassies and consulates, visa officers will thoroughly check the social media activity of students. This includes platforms like X (formerly Twitter), Facebook, and Instagram.Applicants must keep their social media profiles public during the visa process. Officers will review posts, comments, likes, and overall online behavior. They will be searching for any content that shows anti-American sentiment, extremist views, support for terrorist groups like Hamas, or antisemitic remarks. Even a simple like or share of problematic content may raise concerns.If an applicant refuses to allow access to their social media accounts or restricts privacy settings, it may be considered as hiding something.This can lead to delays or even visa rejection. In addition to social




media, officials may also check search engine results, personal websites, and online forums to fully evaluate the applicant's background and intentions.

# Lenacapavir: FDA Approves Twice-Yearly HIV Prevention Injection

The US Food and Drug Administration has approved Lenacapavir, a long-acting drug for HIV prevention. This medication requires only two injections per year and offers nearly complete protection against HIV. The World Health Organization has welcomed this decision, highlighting it as a significant step in global efforts to prevent new HIV infections and provide treatment to all affected individuals.Despite decades of progress in HIV treatment, over a million new cases are reported annually. A highly effective vaccine remains unavailable. Pre-exposure prophylaxis (PrEP) drugs have existed for years but require daily intake, which many find challenging to maintain consistently.

Clinical Trials and Effectiveness

Lenacapavir has shown remarkable results in clinical trials, reducing the risk of HIV infection by over 99.9% in adults and adolescents. Gilead Sciences conducted two major trials: one with over 2,000 women in Sub-Saharan Africa, resulting in a 100% reduction in




infections, and another involving more than 2,000 men and gender-diverse individuals, where only two infections were recorded.

This is a historic day in the fight against HIV," stated Daniel O'Day, Chairman and CEO of Gilead Sciences. The drug needs to be administered only twice a year and has demonstrated excellent outcomes in clinical studies," he added.

Cost Concerns

Although Gilead has not disclosed the price of Lenacapavir, analysts estimate that the annual cost for US patients could reach $25,000. There are calls for Gilead to significantly reduce the price to help end the HIV epidemic. Andrew Hill from Liverpool University noted that even high-income countries might struggle to afford Lenacapavir if it costs more than $20,000 annually.UN Under-Secretary-General Winnie Byanyima expressed concerns about the pricing: "Charging a thousand times more for a drug capable of ending an epidemic is unacceptable." She emphasized that such expensive medications cannot eradicate AIDS.The approval of Lenacapavir marks an important milestone in combating one of the world's most severe public health challenges caused by the HIV virus. While efforts continue globally to make treatments accessible to everyone living with HIV, this development brings hope for better prevention strategies.










# ధోనీ రికార్డు పై కన్నేసిన పంత్..!!



లీడ్స్: ఇంగ్లాండ్‌లో రిషబ్ పంత్ ఒక ప్రత్యేకమైన రికార్డును నెలకొల్పే అవకాశం ఉంది. ఒకవేళ అది జరిగితే, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును పంత్ అధిగమిస్తాడు.

ధోనీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం

ప్రస్తుత సిరీస్‌లో రిషబ్ పంత్‌కు 267 పరుగులు చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా, జట్టులో కీలక స్థానంలో ఉన్నాడు. అయితే, పంత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఒకవేళ అతనికి 289 పరుగులు చేసే అవకాశం వస్తే, అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు.భారత క్రికెట్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం పంత్‌కు చాలా ముఖ్యం. అయితే, గత కొన్ని మ్యాచ్‌లలో అతను ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో జట్టు యాజమాన్యం అతనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది కాబట్టి, రిషబ్ పంత్ ఈ విజయాలు సాధించే అవకాశం ఉంది.ఈసారి భారత జట్టులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ లేరు. అందువల్ల, రిషబ్ పంత్ అదనపు బాధ్యతను తీసుకోవాల్సి వస్తోంది. అతను నిలబడి జట్టు స్కోరును పెంచాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రిషబ్ పంత్ బాధ్యతాయుతంగా ఆడతాడా లేదా అనే అంచనా అభిమానుల్లో ఉంది.ఈ సందర్భంగా ఒక అభిమాని స్పందిస్తూ.. "భారత జట్టును ఓటమి పాలు చేయకూడదు. రిషబ్ పంత్‌కు తగిన ప్రోత్సాహం ఇవ్వండి" అని కోరాడు.మొత్తానికి రిషబ్ పంత్ రాబోయే మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాడో వేచి చూడాలి.

# తెలుగోడు వద్దు.. మా సాయిని ఫస్ట్ డౌన్‌లో ఆడించండి: దినేశ కార్తీక్, అశ్విన్



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మరికొద్ది గంటల్లో లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ఎడిషన్ 2027 కూడా ఈ సిరీస్‌తోనే ప్రారంభమవ్వనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌లో టీమిండియా ఎలా రాణిస్తుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రోహిత్ వారసుడిగా టీమిండియా టెస్ట్ టీమ్ సారథ్య బాధ్యతలను శుభ్‌మన్ గిల్ అందుకున్నాడు. ఈ సిరీస్‌తోనే అతని కెప్టెన్సీ కెరీర్ మొదలవ్వనుంది. టీమిండియా కాంబినేషన్‌తో పాటు కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు? ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఈ క్రమంలో టీమిండియా కాంబినేషన్‌పై భారత మాజీ క్రికెటర్లు దినేశ్ కార్తీక్, రవిచంద్రన్ అశ్విన్‌లు తమ అంచనాలను పంచుకున్నారు. తమిళనాడుకు చెందిన సాయి సుదర్శన్‌ను మూడో స్థానంలో ఆడించాలని సూచించారు. ఇలా చేస్తేనే జట్టుకు ప్రయోజనమని, అతన్ని ఖచ్చితంగా తుది జట్టులో ఆడించాలని పేర్కొన్నారు.ముందుగా దినేశ్ కార్తీక్ మాట్లాడుతూ.. కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లను ఓపెనర్లుగా ఆడించాలని తెలిపాడు. సాయి సుదర్శన్‌ను ఫస్ట్ డౌన్‌లో.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బరిలోకి దిగాలని చెప్పాడు. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ ఐదో స్థానంలో.. కరుణ్ నాయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయాలని తెలిపాడు. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఏడో స్థానంలో.. శార్దూల్ ఠాకూర్ 8వ స్థానంలో ఆడాలని తెలిపారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి పేరును దినేశ్ కార్తీక్ విస్మరించాడు. అతని కంటే శార్దూల్ బెస్ట్ ఆప్షన్ అని అభిప్రాయపడ్డాడు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కార్తీక్ ఎంచుకున్నాడు.దినేశ్ కార్తీక్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో అశ్విన్ ఒకే ఒక్క మార్పు చేశాడు. అది కూడా కరుణ్ నాయర్‌ను ఐదో స్థానంలో.. రిషభ్ పంత్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయించాలని చెప్పాడు. అశ్విన్ కూడా నితీష్ కుమార్ రెడ్డి పేరును విస్మరించడం గమనార్హం. ఇటీవల జరిగిన ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో రాణించడంతో అతనికే తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.దినేశ్ కార్తీక్ ప్లేయింగ్ ఎలెవెన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రిషభ్ పంత్(కీపర్, వైస్ కెప్టెన్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ.అశ్విన్ ప్లేయింగ్ ఎలెవన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రిషభ్ పంత్(కీపర్, వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ.

# '8 వసంతాలు' మూవీ రివ్యూ




**నటీనటులు: అవంతిక సనిల్‌కుమార్- హను రెడ్డి- రవితేజ- కన్నా- సంజన తదితరులు**
**సంగీతం: హేషబ్ అబ్దుల్ వాహబ్**
**ఛాయాగ్రహణం: విశ్వనాథ్ రెడ్డి**
**నిర్మాతలు: నవీన్ యెర్నేని- యలమంచిలి రవిశంకర్**
**రచన- దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి**

**షార్ట్ ఫిలింతో ఫీచర్ ఫిలిం స్థాయి ఫాలోయింగ్ సంపాదించడం అరుదు. 'మధురం' అనే లఘు చిత్రంతో అలాంటి పేరే సంపాదించాడు ఫణీంద్ర నర్సెట్టి. తర్వాత 'మను'తో అతను దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కానీ అది నిరాశపరిచింది. చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు '8 వసంతాలు' అంటూ వచ్చాడు ఫణీంద్ర . ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ :** శుద్ధి అయోధ్య (అనంతిక) ఆత్మభిమానం ఉన్న అమ్మాయి. తండ్రి చనిపోవడంతో ఓవైపు ఊటీలోని తమ టీ ఎస్టేట్లను చూసుకుంటూ.. మరోవైపు తన అభిరుచి మేరకు రచయితగా పుస్తకాలు రాస్తూ ఉంటుంది. మార్షల్ ఆర్ట్స్ లోనూ ఆమెకు మంచి ప్రావీణ్యం ఉంటుంది. ఊటీలో కరాటే- మార్షల్ ఆర్ట్స్ నేర్పించే స్కూల్ లో వరుణ్ (హను రెడ్డి) అందర్నీ ఓడిస్తుంటే.. శుద్ధి అయోధ్య అతణ్ని ఓడిస్తుంది. ఈ క్రమంలో వరుణ్.. శుద్ధి ప్రేమలో పడతాడు. కొన్నాళ్లకు ఆమె కూడా అతణ్ని ప్రేమిస్తుంది. కానీ శుద్ధి తన ప్రేమను వరుణ్ కు చెప్పేలోపే అతను ఆమెను వదిలేసి వెళ్ళిపోతాడు. అదే సమయంలో శుద్ధి ఎంతో అభిమానించే మార్షల్ ఆర్ట్స్ గురువు చనిపోతాడు. ఆ తర్వాత శుద్ధి ఏం చేసింది? వరుణ్ ఎందుకు వదిలేసి వెళ్ళిపోయాడు? శుద్ధి తన ప్రేమని ఎలా మర్చిపోయింది? గురువు కోసం ఏం చేసింది? శుద్ధి జీవితంలోకి ఇంకో ప్రేమ ఎప్పుడు ఎలా వచ్చింది.. అన్నది మిగతా కథ.

**కథనం – విశ్లేషణ:** భావయుక్తమైన కవిత్వం చదివి మైమరిచిపోయి వేరే లోకంలో విహరిస్తారు కొంతమంది. కానీ ఆ రకమైన అభిరుచి లేని వాళ్లకు అదే కవిత్వాన్ని వినిపించే ప్రయత్నం చేస్తే నా వల్ల కాదు బాబోయ్ అని దండం పెట్టేస్తారు. కవిత్వం చదివి ఆస్వాదించినవాళ్లు గొప్పోళ్లు అయిపోరు. అది నచ్చని వాళ్లను టేస్ట్ లేదని విమర్శించనూజాలం. ఎవరి అభిరుచి వాళ్లది. ఈ స్పీడు యుగంలో పొయెట్రీ చదివి ఆస్వాదించేవాళ్లు తక్కువైపోయినా సరే.. యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి '8 వసంతాలు'తో విజువల్ పొయెట్రీ రాయడానికి ప్రయత్నించాడు. ఇక ప్రేమకథ అనగానే అబ్బాయి దృక్కోణం నుంచి చర్చించే కథలే ఎక్కువగా కనిపిస్తాయి. ఇక్కడ కూడా ఫణీంద్ర భిన్నమైన దారిలో నడిచాడు. అమ్మాయి జీవితంలో ప్రేమ దశలను చర్చించాడు. ఇది ఇంకో రకమైన రిస్క్. ఐతే ఫణీంద్ర చాలా సిన్సియర్ గా ఒక కన్విక్షన్ తోన్టే ఈ ప్రయత్నం చేశాడు కానీ.. రెండు గంటల పాటు ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెట్టగలిగాడా అంటే మాత్రం ఔనని చెప్పలేం. ఇందులో కొన్ని బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉన్నాయి. బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. చాన్నాళ్ల పాటు గుర్తుండే సంభాషణలున్నాయి. లీడ్ యాక్టర్ పెర్ఫామెన్స్ అయితే కట్టిపడేస్తుంది. విజువల్స్.. మ్యూజిక్ స్టాండౌట్ గా నిలుస్తాయి. ఇన్నీ ఉన్నా కథనం మాత్రం అనుకున్నంతగా రక్తి కట్టలేదు. పెద్దగా మలుపుల్లేని కథ.. ఒక దశ దాటాక మరీ నెమ్మదించే కథనం.. '8 వసంతాలు'కు ప్రతిబంధకాలుగా మారాయి. ముందే అన్నట్లు ఒక వర్గం ఈ విజువల్ పొయెట్రీని ఆస్వాదించే అవకాశముంది. కానీ అందరినీ ఇది మెప్పిస్తుందా అంటే మాత్రం సందేహమే.

'8 వసంతాలు' ట్రైలర్ చూస్తేనే ఇది ఎలాంటి కథ.. దీని కథనం ఎలా సాగుతుంది అనే విషయంలో ఒక అంచనా వచ్చేస్తుంది. దానికి ప్రిపేరై థియేటర్లో కూర్చుంటే చక్కటి ఆరంభంతో మెప్పిస్తాడు ఫణీంద్ర. ఒక అమ్మాయి జీవితంలో ప్రేమ సహా వివిధ దశలను లోతుగా చర్చించే ప్రయత్నం చేశాడతను. ఒక రకంగా చెప్పాలంటే 'నా ఆటోగ్రాఫ్' సినిమాను అమ్మాయి కోణంలో చూస్తున్న భావన కలుగుతుంది ఈ సినిమా చూస్తుంటే. కానీ దీని కథన శైలి మాత్రం వేరు. పొయెటిక్ స్టైల్ నరేషన్.. లోతైన సంభాషణలతో ఇది కొంచెం భిన్నమైన దారిలో నడుస్తుంది. ఆసక్తికరంగా సాగే లీడ్ క్యారెక్టర్.. అవంతిక పెర్ఫామెన్స్.. కంటికి ఇంపైన సన్నివేశాలు.. సోల్ ఫుల్ మ్యూజిక్ తో.. ఒక దశ వరకు '8 వసంతాలు' బాగానే ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంది. ట్రైలర్ చూసి సినిమా నుంచి ఏం ఆశిస్తామో అది అందిస్తాడు ఫణీంద్ర.

"మగాడి ప్రేమకు సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు.. భాగ్యనగరాలు ఉన్నాయి. ఆడదాని ప్రేమకు ఏమున్నాయి. మనసులోనే సమాధి చేసుకున్న జ్ఞాపకాలు తప్ప" అంటూ ట్రైలర్లో వినిపించిన డైలాగ్ తో ఈ సినిమాను సింప్లిఫై చెప్పొచ్చు. అమ్మాయిని మైమరిచిపోయేలా చేసే తొలి ప్రేమ.. తర్వాత అది చేసే గాయం.. తన వ్యక్తిగత జీవితంలో ఇతర ఒడుదొడుకులు.. ఈ గాయాలన్నింటినీ మాన్పించే మరో ప్రేమ.. ఇలా ఒక అమ్మాయి జీవితంలో 8 సంవత్సరాల్లో జరిగే పరిణామాలను దర్శకుడు చర్చించాడు. ఐతే ఒక దశ వరకు ఈ పరిణామాలు ఆసక్తికరంగా అనిపిస్తాయి. ఎప్పుడైనా సరే ప్రేమ సన్నివేశాలు ఆహ్లాదకరంగా అనిపిస్తాయి. కానీ బ్రేకప్.. ఎడబాటు.. ఈ కోణంలో కథ నడిచినపుడు ప్రేక్షకుల ఆసక్తిని నిలిపి ఉంచడం సవాలే. ఫణీంద్ర ఇక్కడే తడబడ్డాడు. తొలి ప్రేమ కథ ఉన్నంత ఆసక్తికరంగా రెండో కథ అనిపించదు. కథానాయిక జీవితంలో జరిగే ఇతర పరిణామాలు కూడా అనాసక్తికరంగా అనిపిస్తాయి. ద్వితీయార్ధంలో చెప్పడానికి పెద్దగా కథ లేకపోయింది. కథనం కూడా మరీ నెమ్మదించి విసుగు పుట్టిస్తుంది. సన్నివేశంలో ఏదో ఒక ప్రత్యేకత ఉన్నపుడే.. డైలాగులు కూడా ఎలివేట్ అవుతాయి. కానీ ద్వితీయార్ధంలో ప్రేక్షకుల అటెన్షన్ ను రాబట్టే సన్నివేశాలే కరవైపోయాయి. కేవలం అందమైన విజువల్స్.. డైలాగ్స్ ఎంతని సినిమాను డ్రైవ్ చేస్తాయి? కథ ముందుకు కదలక స్ట్రక్ అయిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. కథనం డెడ్ స్లో అయిపోవడంతో ఒక దశ దాటాక '8 వసంతాలు' ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. కాకపోతే క్లైమాక్సుతో మళ్లీ సినిమాకు కొంచెం జీవం వస్తుంది. అక్కడొచ్చే మలుపులు ప్రేక్షకులను తట్టి లేపుతాయి. ముగింపు సన్నివేశాలు మంచి ఫీల్ ఇస్తాయి. కానీ అప్పటి వరకు కుదురుగా కూర్చోవడం మాత్రం కష్టమే. ముందే అన్నట్లు '8 వసంతాలు' ఎలాంటి సినిమా అన్నది ట్రైలర్ చూసినపుడే ఒక అంచనా వచ్చేస్తుంది. ఆ అంచనా మేరకు ఆస్వాదించగల అభిరుచి ఉన్న వాళ్లు ఒకసారి ట్రై చేయొచ్చు.

**నటీనటులు:** ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ అవంతిక సనిల్ కుమార్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. ఒక కొత్తమ్మాయి ఇంత ప్రభావవంతంగా ఒక పాత్రను పోషించడం అరుదు. సినిమా మొత్తాన్ని భుజాల మీద నడిపించాల్సిన పాత్రలో అవంతిక అద్భుతంగా చేసింది. దర్శకుడు తీసుకున్న సాహసోపేత నిర్ణయానికి న్యాయం చేసింది. ఇటు అందంతో ఆకట్టుకుంటూ.. అటు అభినయంతో కట్టిపడేసింది. ఎక్కువగా క్లోజప్స్ ఉన్న సన్నివేశాల్లో ఆమె భావోద్వేగాలను పలికించిన తీరు మెప్పిస్తుంది. హను రెడ్డి ప్రేమికుడి పాత్రలో.. తన తల్లిదండ్రుల కల కోసం బాధపడే పాత్రలో ఆకట్టుకున్నాడు. తన లుక్.. స్క్రీన్ ప్రెజెన్స్ బాగున్నాయి. పాత్రకు తగ్గట్లుగా నటించాడు. రవితేజ నెమ్మదస్తుడైన తెలుగు రచయితగా జస్ట్ ఓకే అనిపించాడు. హీరోయిన్ స్నేహితుడి పాత్రలో కన్నా మెప్పించాడు. అవంతిక తల్లి పాత్రలో నటించిన ఆర్టిస్ట్ ఓకే. కానీ గురువు పాత్రలో నటించిన వ్యక్తి మాత్రం ఆ క్యారెక్టర్ కు కుదరలేదనిపిస్తుంది. మిగతా ఆర్టిస్టులు మామూలే.

**సాంకేతిక వర్గం:** '8 వసంతాలు' సాంకేతికంగా ఉన్నతంగా అనిపిస్తుంది. అన్ని టెక్నికల్ డిపార్ట్మెంట్స్ తమ ప్రతిభను చాటాయి. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి ఛాయాగ్రహణం విజువల్ పొయెట్రీలా అనిపిస్తుంది. దర్శకుడి అభిరుచికి తగ్గట్లు.. అతను ప్రతి సన్నివేశాన్ని అందంగా తీర్చిదిద్దాడు. విజువల్స్ ప్రతి సీన్లో ఆకట్టుకుంటాయి. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ కూడా సినిమాకు తన వైపు నుంచి ఇవ్వాల్సిందంతా ఇచ్చాడు. నేపథ్య సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. పాటలు కూడా ఓకే. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి.. తన కలం బలాన్ని మాటల్లో బాగానే చూపించాడు. "పేగు పంచి ప్రాణం పోయగలిగిన వాళ్లం చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా?".. "మనం ఇక్కడికి ఉండటానికి వచ్చాం ఉండిపోవడానికి కాదు"..

"పిలల్లు తల్లితండ్రుల సుఖాలే కాదు కలలు కూడా పంచుకోవాలి".. "అనాథ అంటే అమ్మానాన్న లేనోడు కాదు ఆశయం లేనోడు".. "ప్రేమ జీవితంలో ఒక దశ మాత్రమే అదే దిశ కాదు".. ఇలా స్ట్రైకింగ్ గా అనిపించే లోతైన డైలాగులు చాలానే సినిమాలో ఉన్నాయి. ఒక అమ్మాయి జీవితంలోని ప్రేమ దశల మీద ఓ కథ రాసి డైరెక్ట్ చేయాలనుకోవడం సాహసమే. అందుకే ఇది ఎప్పుడూ చూసే సినిమాల్లా అనిపించదు. ఐతే డైలాగుల్లో ఉన్నంత లోతు.. ఈ కథలో కొరవడినట్లు కనిపిస్తుంది. ఈ కథలను నెమ్మదిగానే చెప్పాలి కానీ.. కథలో పెద్దగా మలుపులు లేకపోవడం.. డైలాగుల మీదే ఎక్కువ ఆధారపడడంతో స్క్రీన్ ప్లే అంత ఎంగేజింగ్ గా అనిపించదు. రచయితగా.. దర్శకుడిగా తన ముద్రను చూపించినా.. మొత్తంగా ఇంకా మెరుగైన పనితనాన్ని ఆశిస్తారు ప్రేక్షకులు.



# నిజ జీవితంలో కీర్తి సురేష్ అమాయకురాలు!

కీర్తి సురేష్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. వచ్చిన ఏ అవకాశం విడిచి పెట్టడం లేదు. ఆ ఛాన్స్ చిన్నదా? పెద్దదా? అన్నది ఆలోచించకుండా కమిట్ అవుతుంది. నటిగా అన్ని రకాల పాత్రలు పోషించాలి. నటికి నిబంధనలు దేనకంటూ ముందుకు సాగుతుంది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. కొన్నిసార్లు తారసపడే పాత్రలు మాత్రం వాస్తవ జీవితాన్ని చూపిస్తుంటాయి.ఆ పాత్రలు రియల్ లైఫ్ కి దగ్గరగా ఉంటాయి. ప్రతీ నటి ప్రయాణంలో ఏదో ఒక దశలో ఇలాంటి అనుభ వాన్ని ఎదుర్కుంటారు. తాజాగా కీర్తి సురేష్ కూడా 'ఉప్పు కప్పు రంబు' లో ఆ అనుభూతి పొందింది. ఇందులో అమ్మడు అపూర్వ అనే పాత్రలో కనిపించనుంది. ఈ పాత్ర తన వాస్తవజీవితానికి చాలా దగ్గరగా ఉంటుంది. రియల్ లైఫ్ లో తానెంతో అమాయకురాలు అట. ఇంట్లో వాళ్లు అంతా అలా అంటున్నప్పుడే తనకు ఆ విషయం తెలిసిందది.అపూర్వ పాత్ర కూడా అలాగే ఉంటుందంది. ఆద్యంతం నవ్వించే రోల్ అని తెలిపింది. అన్నింటికంటే కామెడీ పండించడం కష్టమంది. 'ఒకర్ని ఏడిపించడం సులభం. కానీ నవ్వించడం చాలా కష్టమైన పని. ఈ సినిమా కంటే ముందు రఘుతాత చేసా. అదో రకమైన కామెడీ చిత్రమది. ప్రయోగాలు చేయాలంటే ఆసక్తి ఎక్కువ. విభిన్నమైన కథా నేపథ్యమున్న సినిమాలు చేయాలి. 'ఉప్పుకప్పు రంబు' నా ముందుకు అలా వచ్చింది.కామెడీ చిత్రం ...నాకు రాకపోయినా పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నధం అయ్యాను. ఊరి పెద్దగా బాధ్య తలు స్వీకరించిన తర్వాత పరిస్థితులు అర్ధం చేసుకుని సమస్యల పరిష్కారం కోసం ఏం చేసిందన్నదే కథ' గా కీర్తి సురేష్ రివీల్ చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM